విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్
చల్లా శ్రీకాంత్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 320 | శనివారం 4 జనవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 320 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 4 SATURDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00

## నా కోసం నేనో ఇల్లు కట్టుకోలేదనే విషయం దేశానికి తెలుసు: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ మోదీ తన కోసం ఇల్లు కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసని, కానీ గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించి వారి కలలను సాకారం చేశామని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు నివాస సముదాయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తాము నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని... కానీ తానేమీ అద్దాల మేడలో ఉండటం లేదన్నారు.ఢిల్లీ ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ ప్రభుత్వం లిక్కర్, స్కూల్, పొల్యూషన్ స్కాంలకు పాల్పడిందని విమర్శించారు. బహిరంగంగానే అవినీతికి పాల్పడుతున్నారన్నారు. గత పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుముట్టిందని ఆమ్ ఆద్మీ పార్టీని ఉద్దేశించి అన్నారు. ఇప్పుడు ప్రజలు ఆ విపత్తుకు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యారని వ్యాఖ్యానించారు.

**బీజేపీలోనే అసలైన విపత్తు: కేజ్రీవాల్**

అసలైన విపత్తు బీజేపీలోనే ఉందంటూ ప్రధాని మోదీకి మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీలో విపత్తు లేదని, బీజేపీలోనే ఉందన్నారు. అసలు బీజేపీకి ఢిల్లీలో సీఎం అభ్యర్థి లేరని, ఆ పార్టీకి ఎలాంటి విజన్ లేదని, ఢిల్లీ ఎన్నికలకు సంబంధించి ఆ పార్టీకి అసలు అజెండానే లేదని కేజ్రీవాల్ మూడు పాయింట్లతో విమర్శలు గుప్పించారు. వేల కోట్లతో భవనం నిర్మించుకున్న వ్యక్తి... వేల కోట్లతో విమానంలో తిరిగే వ్యక్తి... లక్షల విలువ చేసే సూట్ ధరించే వ్యక్తి నుంచి అద్దాల మేడ ప్రస్తావన రావడం విడ్డూరంగా ఉందన్నారు.

## చైనా కొత్త వైరస్‌పై స్పందించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ చైనాలో వెలుగు చూసిన కొత్త వైరస్‌పై భారత కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య సేవల సంస్థ (డీజీహెచ్ఎస్) స్పందించింది. చైనాలో కొత్త వైరస్ కారణంగా అక్కడ ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రులకు వరుస కడుతున్నట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. ఇది ప్రపంచాన్ని మరోసారి ఆందోళనకు గురి చేస్తోంది. చైనా కొత్త వైరస్‌పై డీజీహెచ్ఎస్ స్పందించింది. ప్రస్తుత పరిస్థితి గురించి ఆందోళన అవసరం లేదని తెలిపింది.చైనాలో వెలుగు చూసిన హ్యూమన్ మెటానిమో వైరస్ వ్యాప్తి పట్ల ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపింది. ఈ మేరకు డీజీహెచ్ఎస్ ఉన్నతాధికారి డాక్టర్ అతుల్ గోయల్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి ఎవరూ భయపడాల్సిన పని లేదన్నారు. శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ ఆందోళన కలిగిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని, ఈ వైరస్ సాధారణ జలుబుకు కారణమయ్యే ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని డాక్టర్ అతుల్ తెలిపారు. వృద్ధులు, పిల్లల్లో ఇది ఫ్లూ వంటి లక్షణాలను చూపిస్తుందని తెలిపారు.మన దేశంలోనూ శ్వాసకోశ సంబంధిత వైరస్ వ్యాప్తికి సంబందించిన డేటాను విశ్లేషించామన్నారు.

## ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ వాహనాన్ని పరిశీలించిన మంత్రి నారా లోకేశ్



**అధునాతన సాంకేతికతపై అవగాహన కోసం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్**
**స్కూళ్ల వద్దకే వెళ్లి అవగాహన కల్పించేలా వాహనాలకు రూపకల్పన**
**విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికతను వివరించే లక్ష్యంతో కీలక ప్రాజెక్టు**

అమరావతి: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్ సహకారంతో ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ ను ఏపీ ప్రభుత్వం మంగళగిరిలో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్రంలోని విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికతను వివరించే లక్ష్యంతో ప్రారంభించనున్న ఈ నమూనా వాహనాన్ని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ఉండవల్లి నివాసంలో నేడు పరిశీలించారు. పైలట్ ప్రాజెక్టుగా ఈ వాహనం మంగళగిరిలోని పాఠశాలలకు వెళ్లి పిల్లల్లో అవగాహన కల్పిస్తుంది. ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని స్కూళ్లకు ఇటువంటి వాహనాలను పంపిస్తారు. పరివర్తనాత్మక నైపుణ్య అవకాశాలను విద్యార్థుల వద్దకే తీసుకెళ్లేందుకు ఇన్ఫోసిస్ భాగస్వామ్యం కావడం అభినందనీయమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా విజన్, ESG విజన్ 2030 ( ఎన్విరాన్ మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్) లక్ష్యాలకు అనుగుణంగా మారుమూల ప్రాంతాలకు ఉచిత డిజిటల్, %బాజువీ% లెర్నింగ్ అవకాశాలను అందించడం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ లక్ష్యం. ఏపీ స్కిల్ డెవలప్ మెంట్%-%ఇన్ఫోసిస్ సంయుక్త సహకారంతో ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభిస్తారు. ఎలక్ట్రానిక్స్, రోబోటిక్స్, మైక్రో కంట్రోలర్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగాలపై ల్యాబ్ ఆన్ వీల్స్ ద్వారా విద్యార్థులకు బేసిక్ స్కిల్ అందించడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం. ఏపీ మేకర్ ల్యాబ్‌లో 90 నిమిషాల వ్యవధిలో ఇంటరాక్టివ్ లెర్నింగ్ సెషన్ ఉంటుంది. తర్వాత విద్యార్థుల ఆసక్తిని బట్టి ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డు ప్లాట్‌ఫామ్ ద్వారా ఉచితంగా వివిధ కోర్సులు నేర్చుకోవడానికి అవకాశం కల్పించి, వరల్డ్ క్లాస్ టెక్నాలజీ సర్టిఫికేషన్ అందజేస్తారు. మొబైల్ ల్యాబ్‌లో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్ లు, వర్క్‌స్టేషన్‌లు, ప్రయోగాల కోసం కిట్‌లతో సహా అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ రూ.5 కోట్లతో ల్యాబ్ తో కూడిన బస్సు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ఏడాది రూ. 40 లక్షల నిర్వహణ వ్యయాన్ని భరించడమేగాక విద్యార్థులకు కోర్సు కంటెంట్ తో పాటు ట్రైనర్ సపోర్టు అందిస్తుంది. ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ ఒక్కో విద్యార్థికి సగటున రూ.1,500 ఖర్చుచేస్తుంది. ఈ కార్యక్రమం కింద ప్రతి మూడు నెలలకు 4,800 మంది విద్యార్థులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిరోజూ 20 మంది విద్యార్థులతో కూడిన 4 బ్యాచ్‌లకు అవగాహన కల్పించాలన్నది ప్రధాన లక్ష్యమని ఇన్ఫోసిస్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ జి. గణేశ్ కుమార్, ఇన్ఫోసిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు నష్టపరిహారం

**ఓఎన్జిసి చే 148 కోట్ల 37 లక్షల 18,500 రూపాయలు అందజేత**



కాకినాడ :మత్స్యవృత్తి చేస్తూ జీవనోపాధి కోల్పోయిన వారికి ఓఎన్జిసి ద్వారా నష్టపోయిన రైతులకు ఈరోజు 23,450 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 63,250 రూపాయల చొప్పున మొత్తం 148 కోట్ల 37 లక్షల 18,500 రూపాయల నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పసు సమర్ధత, మత్స్య శాఖ మంత్రివర్యులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు.శుక్రవారం తాళ్లరేవు మండలం కోరంగి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా , కాకినాడ జిల్లాలోని మత్స్యకారులు ఓఎన్జిసి పైప్ లైన్ వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం ఓఎన్జిసి సంస్థ నుండి చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు . మత్స్యకారులను అన్ని విధాల ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ముందుంటుందని ఆయన తెలిపారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే సహాయాన్ని పదివేల రూపాయల నుండి 20 వేల రూపాయలకు పెంచడం జరిగిందని అది ఏప్రిల్ ఒకటో తారీఖున అర్హుల ఖాతాల్లోకి 20 వేల రూపాయలు చోప్పిన జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించిందని 12 న్నారలక్షల కోట్లు అప్పుచేసి రెండున్నర లక్షల కోట్లు డి బి టి ద్వారా ప్రజలకు వేయడం జరిగిందని మిగిలిన 10 లక్షల కోట్ల రూపాయలు ఎక్కడికి పోయాయని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో ఎక్కడ అభివృద్ధి జరగలేదని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం అన్ని అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసేం దుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసి తీరుతామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలలో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి చేయలేదని, సంపూర్ణ మద్యనిషేధం అమలు చేస్తామని అమలు చేయలేదని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి కింద 2,200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే ఈ ప్రభుత్వానికి తల్లికి వందనం క్రింద 8,500 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు. ఈనెల 8వ తేదీన దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ విశాఖపట్నం కు వస్తున్నారని ఆరోజు అనేక పరిశ్రమలకు శంకుస్థాపన చేయడంతో పాటు రైల్వే జోన్ కు శంకుస్థాపన కార్యక్రమం

2వ పేజీలో

## మహిళల జీవనోపాధి పెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలి




రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 03 : మహిళల జీవనోపాధి పెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వివిధ శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జీవనోపాధి పథకం అనుసంధానంతో మహిళల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేయాలని కలెక్టర్ చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సమర్థంగా చేపట్టాలన్నారు. వారి జీవనోపాధి వృద్ధికి అధికారులు సహకరించాలన్నారు. పాడి గేదెల పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు పాడి గేదెలు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు మండలాల వారీగా లబ్ధిదారుల ఎంపిక వేగంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం గేదెల కొనుగోలు ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు. యువతీ యువకుల ఉద్యోగ నియామకాల కొరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని డిపిఓ ను ఆదేశించారు. ఆక్వా పార్క్ ప్రతిపాదనలపై సమగ్ర నివేదిక పంపాలని సూచించారు. పి జి ఆర్ ఎస్ లో నమోదయ్యే రెవిన్యూ అంశాల పరిష్కారం పై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, డి ఆర్ డి ఏ పి డి పద్మ, డిపిఓ ప్రభాకర్, మత్స్యశాఖ ఇన్చార్జ్ ఏడి, తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కీలక నిర్ణయం

**పిఠాపురంలో జనసేన ప్లీనరీ-తేదీలు ఫిక్స్..**



అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించడంతో పాటు కొత్త ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు మరో వ్యూహం సిద్ధం చేసుకుంటున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తన జనసేన పార్టీని బలోపేతం చేసుకునేందుకు వీలుగా ప్లాన్ రెడీ చేశారు. దీనికి తన సొంత నియోజకవర్గం పిఠాపురాన్ని కేంద్రంగా కూడా ఎంచుకున్నారు. ఈ మేరకు ఇవాళ కీలక నిర్ణయం తీసుకున్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు పార్టీ ప్లీనరీ నిర్వహించాలని అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు. మార్చి 12, 13, 14 తేదీల్లో పిఠాపురం నియోజకవర్గంలో ఆవిర్భావ దినోత్సవ ప్లీనరీ నిర్వహించబోతున్నారు. ప్లీనరీ నిర్వహణపై విజయవాడలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో ఈ నిర్ణయం తీసుకున్నారు.గతంలో అధికారంలో లేకపోయినా జనసేన పార్టీ ఆవిర్భావ సభల్ని పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించే వారు. వాటి విషయంలో అప్పటి వైసీపీ ప్రభుత్వంతో సై అంటే సై అనే వారు. అలాగే ఆవిర్భావ సభల్లో పవన్ ప్రసంగాలు కూడా వాడివేడిగా ఉండేవి. అయితే ప్రభుత్వంలోకి వచ్చాక పవన్ దూకుడు తగ్గిందనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో తిరిగి జనసేన పార్టీ కార్యకర్తలు, తన అభిమానుల్లో జోష్ నింపేందుకు పవన్ ప్లీనరీని వాడుకునే అవకాశముంది.ఏపీలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో టీడీపీ, బీజేపీతో కలిసి పవన్ ముందుకు సాగుతున్నారు. అయితే భవిష్యత్తులో రాజకీయ పరిస్థితులు ఎలా మారినా జనసేన పార్టీకి ఇబ్బంది లేకుండా ఉండాలంటే క్షేత్రస్థాయిలో బలపడాల్సిన అవసరం ఎంతో ఉంది. అందుకే పార్టీ పటిష్టతపై పవన్ ఫోకస్ పెడుతున్నారు. ఇందులో భాగంగానే ఒక్క రోజు జరగాల్సిన పార్టీ ఆవిర్భావ సభను కాస్తా ప్లీనరీగా మార్చి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

# సహనం ఓర్పుకు మారు పేరు శంకరరావు

## అంకితభావంతో పనిచేసిన శంకరరావు ఉద్యోగులకు స్ఫూర్తిదాయకం : పదవీ విరమణ సభలో కొనియాడిన వక్తలు

ఏలూరు సిటి,(రాయల్ జర్నలిజం) దేవాదాయ ధర్మాదాయ శాఖలో పలు హోదాల్లో 39 యేళ్ల పాటు పనిచేసి, కార్యనిర్వహణాధికారిగా పదవి విరమణ చేసిన దూరు.శంకరరావు మంచి పరిపాలనా దక్షుడని వక్తలు కొనియాడారు. స్థానిక పత్తేబాద శ్రీ చౌడేశ్వరి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో డి. శంకరరావు పదవీ విరమణ సభ శనివారం రాత్రి ఆత్మీయుల మధ్య జరిగింది. ఈయన ఇదే దేవాలయంలో నిన్నటి వరకు ఈవో గా పనిచేసి రిటైర్ అయ్యారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏలూరు జిల్లా సహాయ కమిషనర్ వి.హరి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసిన శంకరరావు పలువురు ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. దేవాదాయ ధర్మాదా య శాఖ రాష్ట్ర కార్యాలయం నుండి డిప్యూటీ స్థపతి ఎమ్ఎన్. నెహ్రూ వేదికపై ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



రంగ్రీజుమఠం గ్రూపు దేవాలయాల కార్య నిర్వహణ అధికారి సిహెచ్. చిన నాగేశ్వరరావు మాట్లా డుతూ సహనం, ఓర్పుకు మారుపేరుగా శంకరరావును అభివర్ణించారు. ప్రతి ఏటా దేవుని ఉత్సవాలను ఎంతో సమర్ధవంతంగా నిర్వహి ంచేవారని అన్నారు. పాలకవర్గంతో, భక్తులతో కలిసి సమన్వయం చేస్తూ ఆయన కార్యక్రమాలు ఉండేవి అన్నారు. ఆయన హయాంలో పత్తేబాద శివాలయం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సమయపా లనకు, క్రమశిక్షణకు శంకరరావు పెట్టింది పేరని చెప్పారు. సౌమ్యునిగా, అజాత శత్రువుగా ఆయన అందరి మన్ననలను అందుకున్నారని అన్నారు. భీమడోలు గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణ అధికారి సైదు నెహ్రూ బాబు మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఉద్యోగం చేయడం అంటే కత్తి మీద సాము లాంటిది అన్నారు. అధికారుల అడుగుజాడల్లో తూచ తప్పకుండా పనిచేసి శంకరరావు పై అధికారుల మన్ననలను అందుకున్నారని అన్నారు. ఎండోమెంట్స్ రిటైర్డ్ ఉద్యోగి రఘు మాట్లాడుతూ శంకరరావు దంపతుల శేష జీవితం ఎంతో ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. పూళ్ళ గ్రూపు దేవాలయాల కార్య నిర్వహణ అధికారి కె. సోమ శేఖర్ మాట్లాడుతూ శంకరరావు గతంలో పూళ్ళలో పని చేశారని, ఇప్పటికీ పూళ్ళ గ్రామంలో ఆయనను దేవాలయానికి వచ్చే భక్తులు గుర్తు చేసుకుంటారని చెప్పారు. సుమారు 40 ఏళ్ల పాటు దేవునికి సేవ చేసే అదృష్టం ఆయనకి కలిగిందని అన్నారు. ముఖ్యఅతిథి, పదవీ విరమణ చేసిన డి శంకరరావు మాట్లాడుతూ తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో తనకు సహకరించిన అధికారులకు, సహచర సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డి శంకర్రావు దంపతులను అధికారులు, సహచర ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. శాలువాలు, పూలమా లలతో ముంచెత్తారు. ఈ సన్మాన కార్యక్ర మంలో గుండుగొలను శ్రీ సీతారామ స్వామి దేవాలయం వంశ పారంపర్య ధర్మకర్త కొండా గంగరాజు, పెనుగొండ కార్యనిర్వాహ ణాధికారి జి.



రామపెద్దిం ట్లరావు, జనార్ధన స్వామి దేవాలయం కార్యనిర్వహణాధికారి సిహెచ్. నాగ మునీశ్వరరావు, మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ పుల్లారావు, గోల్డ్ అండ్ సిల్వర్ ఇన్సూరెన్స్ ఏజెంట్ అన్నపూర్ణరావు (బుజ్జి)పాల్గొన్నారు. శ్రీ చౌడేశ్వరి రామలింగేశ్వర స్వామి ఆలయం దేవస్థానం సేవకులు వేద ఆశీర్వచనాలతో శంకరరావు దంపతులను దీవించారు. ఈకార్యక్రమంలో వివిధ దేవాలయాల కార్యనిర్వహణా ధికారులు,అర్చకులు, గుమస్తాలు, అధికారులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధకశాఖ జేడీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన గోవిందరాజు

## సామూహిక నట్టల నివారాణా కార్యక్రమం పట్ల ప్రత్యేక శ్రద్ధ



ఏలూరు సిటి,(రాయల్ జర్నలిజం) ఏలూరు జిల్లా పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు గా టి. గోవిందరాజు నియమి తులయ్యారు. ఇప్పటివరకు ఈ స్థానంలో పనిచేసినటువంటి గెద్దం నెహ్రూ బాబు పదవి విరమణ చేయడంతో టి. గోవింద రాజు ను సహాయ సంచాలకులుగా పూర్తి అదనపు బాధ్యతలతో ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు గోవిందరాజు పశుసంవర్ధకశాఖ ఏలూరు డివిజన్ ఉపసంచాలకులుగా బాధ్యతలు నిర్వర్తించారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడంలో, అసలైన నేను లబ్ధిదారులను ఎంపిక చేయడంలో తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని చెప్పారు. జనవరి నెలలో లేగదూడలు, గేదెల్లో సామూహిక నట్టల నివారణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. జనవరి నెలాఖరు నాటికి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. కాగా ఏలూరు జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం క్రింద నూటికి నూరు శాతం సబ్సిడీతో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం క్రింద 10 నుంచి 50 సెంట్లు వరకు రైతులు తమ పొలాల్లో గడ్డిని పెంచుకోవచ్చునని చెప్పారు. పశుగ్రాసం చేతికి అందిన తర్వాత రైతులకు అయ్యే ఖర్చులు మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. అలాగే జనవరి నెలాఖరు నాటికి జిల్లాలో గోకులం షెడ్లు నిర్మాణం పూర్తి కావస్తుందని జేడి గోవిందరాజు తెలిపారు.

# టెండర్ల దశకు చేరిన కాకినాడ- శ్రీకాకుళం పైప్లైన్ ప్రాజెక్ట్

ఏలూరు,(రాయల్ జర్నలిజం) జనవరి 3 : ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలించింది. కాకినాడ నుండి శ్రీకాకుళం వరకు (విశాఖపట్నం మీదుగా) సహజవా యువు పైప్‌లైన్ ప్రాజెక్ట్ పనులకు అడుగు ముందుకు పడింది. ఈ పైప్ లైన్ బాధ్యత తీసుకుని త్వరి తగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని పెట్రోలియం మరియు సహజవాయువు నియంత్రణ మండలి చైర్మన్ అనిల్ కుమార్ జైన్ ను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గత ఏడాది అక్టోబరు 21న స్వయంగా కలిసి విజ్ఞప్తి చేయడంతో పాటు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ప్రాజెక్టు పురోగతికి సంబంధించి పెట్రోలియం మరియు సహజ వాయువు నియంత్రణ మండలి కార్యదర్శి అంజన్ కుమార్ మిశ్రా లేఖ ద్వారా లిఖితపూర్వకంగా గురువారం సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈ పైప్‌లైన్ ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, కాకినాడ నుండి శ్రీకాకుళం వరకు సహజ వాయువు పైప్‌లైన్ వేసే బాధ్యత గెయిల్‌కు ఇవ్వాలనే అభ్యర్థనను పెట్రోలియం మరియు సహజవాయువు నియంత్రణ మండలి పరిగణలోకి తీసుకుంది. తద్వారా ఇప్పటికే వేసిన పైప్ లైన్ ను ఆంధ్రప్రదేశ్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీజీడీసీ స్వాధీనం చేసుకుంది. పైప్ లైన్ విషయంపై చర్చించిన బోర్డు 290 కి.మీల కోసం అధికారిక బిడ్డింగ్ ప్రక్రియను ప్రారంభించింది. జనవరి 17 న ప్రీ–బిడ్ కాన్ఫరెన్స్, ఏప్రిల్ 14 లోపు బిడ్ సమర్పణకు, ఏప్రిల్ 16 సాంకేతిక బిడ్ ప్రారంభ తేదీతో పైప్ లైన్ పనులకు సంబంధించి టెండర్లు పిలిచారు. టెండర్ల ప్రక్రియ అనంతరం పైప్ లైన్ ప్రాజెక్టు పనులు ప్రారంభించనున్నారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలితంగా కాకినాడ–శ్రీకాకుళం పైప్ లైన్ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చుతోంది. పైప్ లైన్ ప్రాజెక్టు విషయంలో సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# త్రాగునీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం

## మారుతీ నగర్‌లో రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి

ఏలూరు సిటి,(రాయల్ జర్నలిజం) త్రాగునీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కార చర్యలు చేపడతామని ఎమ్మెల్యే బడేటి చంటి హామీ ఇచ్చారు. ఏలూరు 4వ డివిజన్ మారుతీ నగర్‌లో నూతనంగా నిర్మిస్తోన్న రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను శుక్రవారం ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పరిశీలించారు. ఈ సందర్భంగానే ఆ ప్రాంతంలోని ప్రజలు తమ రోడ్డుకు కూడా డ్రైన్ వ్యవస్థను అనుసంధానం చేయాలని కోరడంతో ఆ దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆయన తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఇదేసమయంలో త్రాగునీటి సమస్యను కూడా వారు ఎమ్మెల్యే బడేటి చంటి దృష్టికి తీసుకురాగా,, ఆ సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నామని, నిధులు మంజూరైన వెంటనే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడతామంటూ వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని రహదారులు, డ్రైన్ల ఆధునికరణ పనులను మరింత ముమ్మరం చేశామన్నారు. అందులో భాగంగానే గతంలో స్థానిక మారుతీ నగర్ రోడ్డుపై



వర్షపునీరు నిలిచి ఉండటాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించా నన్నారు. దీంతో ఆ సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగు తున్నాయన్నారు. అయితే ఇదేప్రాంతానికి చెందిన మరికొంతమంది తమ ప్రాంతంలో డ్రైన్ కావాలని కోరారని, వారి సమస్యని పరిష్కరించే దిశగా తక్షణ చర్యలు చేపట్టామన్నారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి కూడా తాము ప్రత్యేక ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానంగా విడుదల చేసే అమృత్ – 2 పథకం నిధులతో త్రాగునీటి సమస్యకు చెక్ పెడతామన్నారు. ఇందుకు కొంత సమయం పడుతుందన్న ఆయన త్వరితగతిన నిధులు విడుదలైతే 2025 చివరి నాటికి త్రాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామన్నారు. నియోజకర్గాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే చంటి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఎమ్మెల్యే వెంట ఏలూరు కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, పూజారి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒలింపియాడ్ పోటీ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



మండపేట(రాయల్ జర్నలిజం) యూనిఫైడ్ కౌన్సిల్ సంస్థ ఆద్వర్యంలో నిర్వహించిన యూనిఫైడ్ సైబర్ ఒలింపియాడ్ పోటీ పరీక్షలో తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థు అద్భుత ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా లెవెల్ లో 500 లోపు ర్యాంకులు సాధించారని స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రీజినల్ ఇన్చార్జి నరేష్ బహుమతులుగా బంగారు పతకాలు ప్రశంసా పత్రాలను అందచేశారు.ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కంప్యూటర్ విద్యపై నిర్వహించే ఈ పరీక్షలు తమ విద్యార్థులు ఆల్ ఇండియా 500 లోపు 14 వ ర్యాంకు,205,283,286,335,338 వంటి మంచి ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. తమ పాఠశాలలో ప్రైమరీ విద్యనుండి కంప్యూటర్ పై క్లాసెస్ నిర్వహించడం వలన తమ విద్యార్థులు ఘనత సాధించారని అన్నారు.ర్యాంకులు సాధించిన విద్యార్డులను,శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జి ఉమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు నష్టపరిహారం

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతుందని ఆయన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో రైల్వే జోన్ కు స్థలం కూడా కేటాయించలేని పరిస్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్రం 2047 నాటికి సంపూర్ణ అభివృద్ధి చెందేందుకు స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ను రూపొందించి దాని ప్రకారం అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎక్సైజ్ , గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అత్యధిక స్థానాలు గెలిపించి నందుకు ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గానికి మత్స్యవృత్తి చేస్తూ జీవనోపాధి కోల్పోయిన వారికి ఓఎన్జిసి ఇచ్చే నష్టపరిహారం గత టిడిపి ప్రభుత్వంలో పోరాడి సాధించడం జరిగిందని ఆయన తెలియజేశారు తెలుగుదేశం పార్టీ పెట్టిన దగ్గర నుండి తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన ఏకైక వర్గం మత్స్యకారులని ఆయన తెలిపారు. మత్స్యకారులకు ఇల్లు కట్టుకోవడానికి సబ్సిడీ రుణాలు అందించడం జరిగిందని ఆయన అన్నారు. గతంలో వేట నిషేధ సమయంలో బియ్యం అవి ఇచ్చి ఊరుకునేవారు ఇట్టి విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే ప్రతి వ్యక్తికి 4,000 చొప్పున భృతి మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు ఇచ్చే సబ్సిడీలు అన్ని నిలుపుదల చేయడం జరిగింది. గత తెలుగు దేశం ప్రభుత్వం వలలు బోట్లు ఇంజన్లు ఇచ్చాము ఇప్పుడు మరలా మన ప్రభుత్వం వచ్చింది రాబోయే కాలంలో అవన్నీ కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లేవారు 50సంవత్సరాలకు ఇబ్బంది పడుతున్నారని ఉద్దేశంతో 50 సంవత్సరాలకే వారికి పెన్షన్ ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి గారి దేనని ఆయన అన్నారు . ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, ముమ్మడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చి బాబు) మాట్లాడుతూ గతంలో అగ్నికుల క్షత్రియులకు రెండు నెలలు భృతి ఇచ్చి తర్వాత ఆపేసారని , ఎన్నికల ముందు గత ప్రభుత్వం ఓఎన్జిసి నుండి నష్టపరహారం రాదని దుష్ప్రచారం చేసిందని ఆయన అన్నారు. ఐదు నెలల 15 రోజుల కాలానికి 148 కోట్ల 37 లక్షల 18,500 ఈరోజు ఐదు నియోజకవర్గాల ప్రజల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వంలో మత్స్యకారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు . సబ్సిడీ రుణాలు, వలలు, పనిముట్లు, అందించడం జరుగుతు ందని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ యనమల రామకృ ష్ణుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 1000 కిలోమీ టర్ల వరకు కోస్టల్ ప్రాంతం ఉందని దీన్ని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుందని తెలిపారు.పాండిచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ 2006 సంవత్సరంలో జి ఎస్ పి ఎల్ ఎదురుగా మత్స్యకారులు పోరాటం చేశారని ఆయన తెలిపారు .ఆ పోరాట ఫలితంగా నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆనాటి పోరాటంలో వివిధ సంఘాల నాయకులు పార్టీల నాయకులు కలిసి జీఎస్ పి ఎల్ వారితో దపతపాలుగా చర్చించి నష్టపరిహారం వచ్చే విధంగా ఒప్పందం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. మత్స్యకారులు అందరకు కూడా నష్టపరి హారం అందడం లేదని ఆయన అన్నారు. నవంబర్ 22వ తేదీన రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కలిసి మత్స్యకారులు అందరకూ నష్టపరహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, మత్స్యకారులలోని ఉన్న 14 ఉప కులాల వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాలని కోరామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ , పెద్దాపు రం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, అమలా పురం నియోజకవర్గ శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు, కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యాన ందరావు , మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వర రావు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, శాసనమండలి మాజీ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, మత్స్య శాఖ కమిషనర్ టి. డోలా శంకర్, కూటమి ప్రభుత్వ నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# సజ్జలపై గురి పెట్టిన పవన్

సజ్జల రామకృష్ణారెడ్డి సోదరుడు సజ్జల దివాకర్ రెడ్డి కుమారుడైన సందీప్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు బినామీ పేర్లతో వందల భారీగా పట్టా భూములు, డీకేటీ భూములు కొనుగోలు చేశారు. ఇందులో కొన్ని అటవీ భూములు, డీకేటీ భూము లను కబ్జా చేశారనే ఆరోపణలు తెర మీదకు వచ్చాయి. సర్వేనంబర్ 1629లో 40 ఎకరాల వరకు అటవీ భూముల పైన ఫిర్యాదులు ఉన్నాయి. ఈ భూముల వద్ద కంచె, పెద్దపెద్ద గేట్లు పెట్టి లోపలికి ఎవర్నీ అనుమతించడం లేదని చెబుతున్నారు.అదే విధంగా ప్రధాన గేటుకు ఎదురుగా సర్వేనంబర్ 1612లో 5 ఎకరాల 14 సెంట్ల చుక్కల భూమి ఉంది. తమ భూములను సజ్జల ఎస్టేట్‌లో కలిపేసుకున్నారని, నోరెత్తితే చంపేస్తామని బెదిరించినట్లు రాజానాయక్ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు గతంలో ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహా రంపై మూడు రోజుల నుంచి రెవిన్యూ, అటవీశాఖ అధికారులు పోలీసు బలగాలతో వెళ్లి సర్వే చేస్తున్నారు. దీంతో, ఈ వ్యవహారం పైన పవన్ స్పందించారు. విచారణ జరపాలని నిర్దేశించారు. ఏ మేరకు అటవీ భూములు అన్యాక్రాంతం అయ్యాయో గుర్తించి.. ఎవరి ఆధీనంలో ఉన్నాయో.. పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. అధికారులు ఈ రోజు నివేదిక ఇచ్చే అవకాశం ఉంది. దీంతో, ఇప్పుడు సజ్జల విషయంలో ఎలాంటి నిర్ణయం ఉంటుందనే ఉత్కంఠ కొనసాగుతోంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

## వినియోగదారుల దినోత్సవ పోటీల్లో..
# విజేతలను అభినందించిన జెసి సేతు మాధవన్




**విజయనగరం,**(రాయల్ జర్నలిజం):డిసెంబరు 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల మొదటి బహుమతి విజేతలను జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ అభినందించారు. మొదటి బహుమతి విజేతలంతా ఆ రోజు రాష్ట్రస్థాయి ఉత్సవానికి హాజరయ్యారు. దీంతో వీరికి జెసి సేతు మాధవన్ తమ ఛాంబర్లో శుక్రవారం ప్రశంసా పత్రాలను బహూకరించి, అభినందించారు. డిఎస్వో మధుసూదనరావు, ఆయా పాఠశాలల హెడ్ మాష్టర్లు, విద్యార్థుల తల్లితండ్రులు ఉన్నారు. ఎం.వాగ్దేవి, కె.గీతాశ్రీ, పి.దీక్ష, టి.సాహితి, కె.జాహ్నవి, బి.షార్ని, జి. శరాంజి, బి.ఉమాదేవి తదితర విద్యార్థులను జెసి అభినందించారు.




# అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తలుగా ఎదగాలి: శాసనసభ్యులు బోనెల విజయచంద్ర



**పార్వతీపురం,**(రాయల్ జర్నలిజం):విద్యార్థులు తలచుకుంటే ఎన్నో అద్భుతాలు సృష్టించగలరన్నారు. అటువంటి వాటికి నాంది పలికి అంతర్జాతీయ శాస్త్రవేత్తలుగా జిల్లా విద్యార్థులు ఎదగాలని పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర అభిలషించారు. శుక్రవారం పట్టణంలోని డీవివిఎం స్కూల్ ఆవరణలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని సెల్ ఫోన్ ద్వారా జ్యోతి ప్రజ్వలన చేసి, సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూల మాలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సదరన్ ఇండియా సైన్స్ ఫెస్ట్ లో పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో ఉండే ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని, విద్యార్థులను ఇంజినీర్లుగా, వైద్యులుగా, శాస్త్ర వేత్తలుగా తీర్చిదిద్దాలని, ఉపాధ్యాయులను కోరారు. ప్రపంచంలోని ప్రతీది సైన్స్ పైనే ఆధారపడి ఉందన్నారు. అరచేతిలో ప్రపంచవ్యాప్త సమాచారం మన ముందున్న సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని తెలిపారు. జిల్లాలో ఇంకా మూఢనమ్మకాలు ఉన్నాయని, వాటిని విడనాడి విజ్ఞానాన్ని నమ్ముకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మన ఇంజినీర్లు, వైద్యులు ప్రపంచ దశా దిశనే మారుస్తున్నారని, ఆ దిశగా జిల్లా విద్యార్థులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే తరాలు వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రాకు దోహదపడాలని, దేశానికి జిల్లా విద్యార్థులు అంబాసిడర్లుగాను, సైంటిస్టులు గాను ఎదిగి మార్స్ నే జయించాలని కోరారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను గత రెండేళ్లుగా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. అలాగే ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోగలిగితే శాస్త్రవేత్తల్లో కూడా మన జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటువంటి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా కొత్తదనం తెలుసుకొని, మీలోని ప్రతిభా పాఠవాలను వెలికి తీయాలన్నారు. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదని, మీలో ఉన్న ప్రతిభకు మీరే కారకులన్న సంగతిని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని, మీరు చేసే అద్భుతాలే ప్రపంచస్థాయిలో గుర్తింపునిస్తాయని తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా నిర్వహించిన వివిధ పోటీల్లో పార్వతీపురం మన్యం జిల్లా పేరు మారు మ్రోగిందని, ఇటువంటి ప్రదర్శనల ద్వారా మరింత ముందుకు వెళ్లాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఇటువంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించిన ఆయన అనంతరం ఆవరణలో ఏర్పాటుచేసిన 15 మండలాలకు చెందిన 45 విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి, వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎన్.తిరుపతినాయుడు మాట్లాడుతూ.. డిసెంబరు 31 న మండల స్థాయిలో విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించి, మూడు కేటగిరీల్లో ప్రదర్శనలు ఎంపికచేయడం జరిగిందన్నారు. అందులోని 15 మండలాలకు చెందిన 45 ఉత్తమ ప్రదర్శనలను ఇక్కడ ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లాలో 26 అటల్ ల్యాబ్స్ ఉన్నాయని, వాటి ద్వారా 40 ప్రోజెక్టు లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోని శాస్త్రవేత్తల జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేసి, వారిలో స్ఫూర్తిని నింపి తద్వారా వారిని శాస్త్ర వేత్తలుగా తీర్చిదిద్దడమే విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనల ఉద్దేశ్యమని అన్నారు. భావి తరానికి సైంటిస్టులను అందించేందుకు ఇటువంటి సైన్స్




ఫెయిర్లు దోహదపడతాయని, విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి బాధ్యత ఉపాధ్యాయులదేనని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయాధికారి ఆర్.తేజేశ్వర రావు, ఉప విద్యాశాఖాధికారులు డి.రాజ్ కుమార్, పి.కృష్ణమూర్తి, డీసీసీబి సెక్రటరీ పి.సి.శ్రీనివాసరావు, సహాయ సంచాలకులు ఎం.రమాజ్యోతి, పి.దామోదరరావు, స్థానిక కౌన్సిలర్ వెంకటినాయుడు, డీవివిఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావు, ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 4 వ రోజు కొనసాగిన కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్

## శుక్రవారం మహిళా అభ్యర్థులకు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షల నిర్వహణ





**విశాఖపట్నం,**(రాయల్ జర్నలిజం) ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు పోలీసు నియామక పక్రియలో భాగంగా, ఉమ్మడి విశాఖపట్నం సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో.. అర్హత సాధించిన అభ్యర్థులకు విశాఖపట్నం లో కైలాసగిరి వద్ద ఉన్న అనకాపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ మైదానంలో, 4 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు సజావుగా నిర్వహించారు.శుక్రవారం నిర్వహించిన 4 వ రోజు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్ష లకు 718 మంది మహిళా అభ్యర్థులుహాజరుకావాల్సి ఉం డగా, 278 మహిళా అభ్యర్థులు మాత్రమే హాజరయ్యా రన్నారు. మహిళా అభ్యర్థులకు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలను నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా మహిళా పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ నియమించారు. అభ్యర్థులను మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించారు. ఆతర్వాత... బయోమెట్రిక్ తీసుకు న్నారు.తదనంతరం పి.ఎం.టి./పి.ఈ.టి. పరీక్షలు నిర్వహించారు.



పోలీసు నియామకాల ప్రక్రియను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్., పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.మోహన్ రావు , ఎఆర్ డిఎస్పీ పి.నాగేశ్వర రావు, ఎస్బీ ఇన్స్పెక్టర్ బాలసూర్యరావు , సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ టి.కళ్యాణి , ఆర్ ఐ లు ఎల్. మన్మధరావు, బి.రామకృష్ణారావు, ఐటి కోర్ ఎస్సై బి. సురేష్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చింతమనేనికి టిడిపి నేతల శుభాకాంక్షలు

## వైభవంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



**దెందులూరు,**(రాయల్ జర్నలిజం):దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా జరిగాయి. నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు ఉప్పలపాటి రాంప్రసాద్ వీరమాచినేని ప్రభాకర్ కోడాలి ఆంజనేయ చౌదరి టిడిపి దెందులూరు మండలం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు టిడిపి దెందులూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మోత్కూరి నాని బాబు క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి బొడ్డేటి మోహన్ దెందులూరు ఏఎంసీ మాజీ చైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ ఘనంగా ఎమ్మెల్యేని సత్కరించారు. నియోజకవర్గంలో దెందులూరు పెదపాడు పెదవేగి ఏలూరు రూరల్ మండలాల్లోని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున టిడిపి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఉద్యోగులు వచ్చి ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా, బొకే, గజమాల లతో సత్కరించారు. అనంతరం, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ భారీ కేకును కట్ చేశారు.

## చింతమనేని జన్మదిన సందర్భంగా..
# దెందులూరులో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

## ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మహేష్ యాదవ్



**దెందులూరు,**(రాయల్ జర్నలిజం)దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన సందర్భంగా ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో, దెందులూరు గ్రామంలో ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం, దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, మాజీ పబ్లిక్ ప్రభుత్వం న్యాయవాది వీరమాచనేని ప్రభాకర్, నియోజవర్గ క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వర యాదవ్, టిడిపి నేత సంపంగి వేణుగోపాల తిలక్ ల తో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన సందర్భం గా.. దెందులూరు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు దుస్తులను, కోడిగుడ్లను ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ స్థానిక టిడిపి నేతలతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్. జిల్లా నాయకులు షేక్ జహీర్ అహ్మద్. టిడిపి నాయకులు మురళీకృష్ణ. వార్డ్ నెంబర్ బాలకృష్ణ. పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల విద్యకు సావిత్రిబాయి పూలే కృషి

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి**(రాయల్ జర్నలిజం)బాల్య వివాహాలు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సావిత్రి బాయి పూలే... అట్టడుగు వర్గాలు, మహిళల విద్య కోసం చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయత్యోంత్సవం సందర్భంగా తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రి భాయిా పూలే మహిళా, బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు. దేశంలోనే మొట్టమొదటి బాలికా పాఠశాలను ఆమె నెలకొల్పారన్నారు. విద్యతోనే మహిళలకు గౌరవం లభిస్తుందని నమ్మిన వ్యక్తి అని అన్నారు. మహిళల విద్య కోసం సావి త్రబాయి చేసిన సేవలను గుర్తిస్తూ.. .ఆమె జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నా మన్నారు. సామాజిక సంస్క ర్తగా, రచయితగా స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలని కొనియా డారు. చివరి క్షణం వరకూ నమ్మిన సిద్ధాంతాల కోసం అలుపెరగని పోరాటం యోధురా లన్నారు. వితంతు వివాహాలు జరిపిన మహోన్నతురాలు సావిత్రభా యి పూలే అని, తన భర్త జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో నడుస్తూ సామాజిక సేవలో కొనసాగారని మంత్రి సవిత తెలిపారు. సావిత్రి భాయి పూలే పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆచరణీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, డైరెక్టర్లు శౌంఠి శివరామప్రసాద్, శింగం వెంకన్న, వల్లూరి మధుసూదనరావు, టీడీపీ నాయకులు వేములకొండ శ్రీనివాసరావు, మరకా శ్రీనివా



సయాదవ్, పేరేపి ఈశ్వరరావు, కత్తుల మణికంఠ, బడుగు తిరుపతిరావు, పిరియా సోమేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# 8న విశాఖకు రానున్న ప్రధాని నరేంద్ర మోడి

**అమరావతి,** ఈనెల 8 న ప్రధాన మంత్రి నరేంద్ర మోడి విశాఖపట్నంకు రానున్నారు. ప్రధాని పర్యటన విజయవంతానికి విస్తృతమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన వీడియో సమావేశం ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశిం చారు. ఏర్పాట్లకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే సాధారణ పరిపాలన శాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేశామని అందుకనుగుణంగా ఆయా శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఏ చిన్న పొరపాటుకు ఆస్కారం లేని రీతిలో కట్టుదిట్టమైన పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని విశాఖపట్నం జిల్లా కలక్టర్, పోలీస్ కమీషనర్ సహా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి ఇంకా మినిట్ టు మినిట్ కార్యక్రమం ఖరారై రావాల్సి ఉందన్నారు. ఈ లోగా వివిధ శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లను యుద్ద ప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు. ఈనెల 8 సాయంత్రం ప్రధాన మంత్రి విశాఖపట్నం చేరుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయన సంపత్ వినాయక గుడి నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసే సభా వేదిక వరకూ.. రోడ్డు షో నిర్వహించనున్నారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పేర్కొన్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా రోడ్డు షోలో పాల్గొనేందుకు పెద్దఎత్తున ప్రజలు, ప్రజా ప్రతినిధులు రానున్నారన్నారు. వారి వాహనాల పార్కింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సాయంత్రం వేళలో ప్రధాని పర్యటన ఉండనున్న నేపధ్యంలో.. రోడ్డు షో, సభా వేదిక, వివిధ పార్కింగ్ స్థలాల్లో తగిన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారులను ఆమేరకు సిఎస్ ఆదేశించారు. అదే విధంగా సభా వేదిక, పార్కింగ్ ప్రాంతాల్లో తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలను కల్పించాలన్నారు. ప్రధాని పర్యటనకు విశాఖపట్నం సహా పరిసర అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం తదితర జిల్లాల నుండి ప్రజలను బస్సులు, ఇతర వాహనాల్లో తరలి రానున్నారు. వారిని సురక్షితంగా తీసుకువచ్చి, తిరిగి వారి గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చేందుకు వీలుగా.. తగిన ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల కలక్టర్లను ఆదేశించారు. సమావేశానికి వచ్చే వారికి తాగునీరు, అల్పాహారం, భోజన వసతి వంటి ఏర్పాట్లలో ఎటువంటి విమర్శలకు తావీయకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విశాఖ జిల్లా కలక్టర్ సహా పరిసర జిల్లాల కలక్టర్లను ఆదేశించారు. వాహనాల ట్రాఫిక్, పార్కింగ్ వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని డిజిపి, విశాఖ పోలీస్ కమీషనర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.అంతకు ముందు ఈ సమావేశంలో జిఏడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి విశాఖపట్నం జిల్లా కలక్టర్, పోలీస్ కమీషనర్ సహా వివిధ శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సాధారణ పరిపాలన శాఖ ద్వారా ఇందుకు సంబంధించి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.



విశాఖపట్నం జిల్లా కలక్టర్ హరీంద్ర ప్రసాద్ వర్చువల్ గా పాల్గొని మట్లాడుతూ.. ప్రధాని పర్యటనకు విశాఖ నగరంలో లక్షా 20 వేల మందిని, విశాఖ గ్రామీణ ప్రాంత మండలాల నుండి.. 10 వేల మందిని, అనకాపల్లి జిల్లా నుండి 40 వేల మందిని తీసుకువచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు. విశాఖ పోలీస్ కమీషనర్ ఎస్. బాగ్చి వర్చువల్ గా పాల్గొని మాట్లాడుతూ.. నగరంలో 22 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశానికి డిజిపి ద్వారకా తిరుమల రావు, సియం కార్యదర్శి ప్రద్యుమ్న, టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కలక్టర్లు విజయకృష్ణణ్, డా.బిఆర్ అంబేద్కర్, స్వప్నిల్ దినకర్, ఎస్పిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు. పి.హెచ్డి రామకృష్ణ, హరి నారాయణ తదితరులు పాల్గొన్నారు. 8 న విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీచే పలు ప్రాజెక్టులకు శంఖుస్థాపన, ప్రారంభోత్స వాలు ఉన్నాయి.విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి శంకుస్థాపన చేయనున్నారు. అదే విధంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం పూడిమడకలో ఎన్.టి.పి.సి.ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కు వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు.ఈ ప్రాజక్టు కింద ఆకంపెనీ రూ.65,370 కోట్ల పెట్టుబడులను మూడు దశల్లో పెట్టనుంది. కృష్ణపట్నం ఇండస్ట్రీయల్ హబ్ ను కూడా ప్రధాన మంత్రి వర్చువల్ గా ప్రారంభించనున్నారు. రూ.1518 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును తొలి దశలో 2,500 ఎకరాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి. అదే విధంగా నక్కపల్లిలో 2001.8 ఎకరాల విస్తీర్ణంలో రూ.1876.66 కోట్లతో ఏర్పాటు చేసే బల్కు డ్రగ్ పార్కును వర్చువల్ గా శంఖుస్థాపన చేయనున్నారు. ఈ పార్కులో రూ.11,542 కోట్ల మేర పెట్టుబడులు రావడం ద్వారా 54 వేల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

## ఏపీలో కొత్త రైల్వే స్టేషన్ రెడీ.. తొలిసారి వచ్చిన ప్యాసింజర్ రైలు, మొత్తానికి వారి కల నెరవేరింది




అమరావతి :ఏపీలోని ఆ ప్రాంత ప్రజలకు రైలు అనేది ఓ కల. ఎన్నో ఏళ్ల నుంచి కొత్త రైలు మార్గం ఏర్పాటవుతుంది.. తమ ప్రాంతానికి రైలు వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే వారి కల నెరవేరింది.. మొత్తానికి రైలు పరుగులు తీస్తోంది. దీంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయా యి. ప్రకాశం జిల్లా దర్శికి మరోసారి ప్యాసింజర్ రైలు రావడం తో స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైలు మార్గంలో.. కొత్త రైల్వే స్టేషన్ ఏర్పాటైంది. నడికుడి- శ్రీకాళహస్తి మార్గంలో ప్రకాశం జిల్లా కీలకంగా ఉంది.. ముఖ్యంగా దర్శితో పాటూ పొదిలి, కనిగిరి ప్రాంతంలో రైల్వే లైన్ కోసం ప్రజలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తుండగా.. వారి కల నెరవేరింది. దర్శిలో కొత్తగా రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయగా.. రైళ్ల రాకపోకల కోసం ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. మళ్లీ చాలా రోజుల తర్వాత కొత్త రైల్వే స్టేషన్‌కు రైలు వచ్చింది. మరోసారి దర్శికి ప్యాసింజర్ రైలు రావడంతో ఆ ప్రాంత ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.దర్శిలో తాజాగా ప్యాసింజర్ రైలుతో ట్రయల్ రన్ నిర్వహించారు అధికారులు. ఈ మేరకు రైల్వే అధికారులు, సిబ్బంది, ప్రయాణికులతో రైలు దర్శి స్టేషన్‌కు వచ్చింది. దీంతో ఈ రైలును చూసేందుకు జనాలు భారీగా తరలివచ్చారు.. ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తర్వాత పొదిలి మండలం మల్లవరం వరకు 18 కిలోమీటర్ల పరిధిలో జరిగిన కొత్త రైల్వే లైన్ పనులను అధికారులు పరిశీలించారు. అయితే కోర్టులో కేసుల కారణంగా పొదిలి సమీపంలో కొంత దూరం పనులు ఆగిపోయాయి.. ఆ కేసులు కూడా క్లియర్ అయితే పొదిలి వరకు రైలును నడిపేందుకు అధికారులు సిద్ధమంటున్నారు.రైల్వే అధికారులు నడికుడి-శ్రీకాళహస్తి లైన్ పనుల్లో వేగం పెంచారు. ఈ కొత్త రైలు మార్గంలో నడికుడి నుంచి పల్నాడు జిల్లా శావల్యాపురం వరకు పనులు పూర్తి చేశారు.. ట్రయల్ రన్ కూడా విజయవంతం అయ్యింది. ఈ రైలు మార్గంలో రెండో దశలో దర్శి వరకు పనులు పూర్తి చేసి రైళ్ల రాకపోకల కోసం ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. ప్రస్తుతానికి దర్శి వరకు రైళ్లు నడిచేందుకు లైన్ క్లియర్ అయ్యింది. త్వరలోనే పొదిలికి కూడా రైళ్లు పరుగులు పెడతాయంటున్నారు.. ఆ తర్వాత కనిగిరి వరకు ట్రాక్ ఏర్పాటు కానుంది. ఈ మేరకు పనుల్ని మరింత వేగవంతం చేయనున్నారు అధికారులు.

## పార్టీలకతీతంగా జిల్లాను ప్రగతి పథంలో తీసుకువెళ్లాలి

### అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలి: జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ





**శ్రీకాకుళం,:** అన్ని శాఖలు సమన్వయంతో పార్టీలకతీతంగా జిల్లాను ప్రగతిపథంలో తీసుకువెళ్లాలిని, అందరూ కలిసికట్టుగా ఒకే తాటిపై నడుస్తూ జిల్లా అభివృద్ధి పథంలో పయనించేలా సమిష్టిగా పనిచేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, స్థాయి సంఘాల అధ్యక్షురాలు పిరియా విజయ అన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం నకు సంబంధించి 2వ,4వ ,7వ మరియు 1వ స్థాయి సంఘాల సమావేశాలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన, ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్ ఎన్ వి శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నము 2.30 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ అధ్యక్షతన నిర్వహించిన 2, 4, 7 మరియు 1 స్థాయి సంఘ సమావేశాలలో ఆముదాలవలస శాసన సభ్యులు కూన రవికుమార్, గౌరవ నరసన్నపేట శాసన సభ్యులు బగ్గ రమణమూర్తిపా ల్గొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్యం, రహదారులు మరియు భవనాలు, విద్యుత్, నీటి పారుదల శాఖలు,జిల్లా గ్రామీణ నీటి యాజమాన్యసంస్థ , జిల్లా పంచాయతీ, గృహనిర్మాణ సంస్థ, వైద్య ఆరోగ్య శాఖలు వారీగా సమీక్షలు నిర్వహించి సంబంధిత అధికా రులుకు పలు సూచనలు జారీ చేశారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, బి.సి.కార్పొ ఒషన్, వ్యవసాయ శాఖ, ప్రణాళిక శాఖ, పట్టుపరిశ్రమ శాఖా, జిల్లా ఉద్యాన వన శాఖ, అదనపు అటవీ శాఖ, జిల్లా గ్రామీణ నీటి యాజమాన్యసంస్థ , జిల్లా పంచాయతీ, ఐ.సి.డి.ఎస్, గృహనిర్మాణ సంస్థ, వైద్య ఆరోగ్య శాఖలు వారీగా సమీక్షలు నిర్వహించారు. ఉదయం ముందుగా జిల్లా పరిషత్ సిఈఓ, లావేరు జెడ్పిటిసి మీసాల సీతంనాయుడు అధ్యక్షతన 3వ స్థాయి సంఘ సమావేశం ప్రారంభమైంది. ముందుగా వ్యవసాయ, మార్కెటింగ్, మత్స్య, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల పై సమీక్ష ప్రారంభించారు. సమీక్షలో సంబంధిత శాఖల అధికారులు, ప్రతినిధులు శాఖ పరంగా చేపడుతున్న పనులు వివరించారు. హిర మండలం జెడ్పిటిసి పొగిరి బుచ్చి బాబు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలు కోరగా సంబంధించిన వివరాలు జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. అనంతరం జిల్లా పరిషత్ సిఈఓ, జెడ్పిటిసి జంపు కన్నతల్లి అధ్యక్షతన 5వ స్థాయి సంఘ సమావేశం 12.30 గంటలకి ప్రారంభమైంది. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ.. బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, ఉన్నతి, లక్ పతి దీదీ, పిఎం, ఈపిజిపి, నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యాభివృద్ధి, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, బిగ్ ఇంపెక్ట్, పింఛన్ ల పంపిణీ తదితర వివరాలు వివరించారు. అలాగే జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి సంస్థ, పథక సంచాలకులు శాంతిశ్రీ మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు,



గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పోషక ఆహారం, అంగన్వాడి భవన నిర్మాణాలు, మనబడి నాడు నేడు, శిశు గృహ, గృహహింస, దిశ వన్ స్టాప్ సెంటర్ సంబంధించిన పనులపై వివరించారు.ఈ సమావేశానికి జడ్పీటీసీ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు వారి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాలిఫోర్నియాలో భవనంపై కూలిన విమానం.. ఇద్దరు మృతి, 18 మందికి గాయాలు!

న్యూఢిల్లీ : అగ్రరాజ్యం అమెరికాలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. నూతన సంవత్సరం ప్రారంభం అయిన రోజు నుంచి ఇప్పటికే నాలుగైదు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా ఓ ట్రక్కు బీభత్సం, కాల్పులు, పేలుళ్లతో అమెరికా వణికిపోతుండగా.. తాజాగా మరో ఘోరం జరిగింది. దక్షిణ కాలిఫోర్నియాలోని ఓ భవనంపై చిన్న విమానం కూలిపోయింది. ఈ ఘటనలో మొత్తం ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. 18 మంది గాయపడినట్లు తెలుస్తోంది. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.నూతన సంవత్సరం అగ్రరాజ్యం అమెరికాకు ఏమాత్రం కలిసి వచ్చినట్లు కనిపించట్లేదు. న్యూ ఇయర్ వచ్చి మూడు రోజులు గడవకముందే నాలుగైదు ప్రమాదాలు సంభవించగా.. యూఎస్ ప్రజలంతా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ఎక్కడ వాహనాలు బీభత్సం సృష్టిస్తాయో, ఎవరు ఎలా కాల్పులు, పేలుళ్లు జరుపుతారో తెలియక ఆందోళన చెందుతున్నారు. అయితే అమెరికాలో తాజాగా మరో ప్రమాదం జరిగింది. దక్షిణ కాలిఫోర్నియాలోని ఓ భవనంపై చిన్న విమానం క్రాష్ అయింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. 18 మంది గాయపడినట్లు తెలుస్తోంది.దక్షిణ కాలిఫోర్నియాలోని ఆరెంజ్ కౌంటీ నగరం ఫుల్లెర్టన్‌లో గురువారం రోజు మధ్యాహ్నం ఓ భనంవపై చిన్న విమానం కూలిపోయింది. ఒక ఇంజిన్, నాలుగు సీట్ల మాత్రమే కల్గిన ఈ విమానం టేకాఫ్ అయిన ఒక్క



నిమిషానికే కూలిపోయింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చేలరేగాయి. బిల్డింగ్ పైభాగంలో పడడంతో... భవనానికి పెద్ద రంధ్రం ఏర్పడింది. దీంతో విమానంలో ఉన్న వారితో పాటు భవనంలో ఉన్న వారికి కూడా తీవ్ర గాయాలు అయ్యాయి. మొత్తంగా ఈ ఘటన వల్ల ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. 18 మంది గాయపడ్డారు.స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయాలపాలైన వారందరినీ చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే మృతదేహాలను సైతం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి పంపించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలోని పక్క భవనాల వ్యాపారులను ఇళ్లకు పంపించి వేశారు. ఆపై ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకునే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా కుట్టు మిషన్లు, టెక్స్‌టైల్స్ కల్గిన ఓ గోదాం భవనంపై విమానం కూలిపోగా.. ఆస్తి నష్టం కూడా జరిగినట్లు పోలీసులు గుర్తించారు.ఆస్పత్రికి తరలించిన వారిలో 8 మందికి స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం వారు ఇళ్లకు వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. అలాగే మరో పది మంది ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని స్పష్టం చేశారు. అలాగే మరణించిన వాళ్లు విమానంలో ఉన్న వారా లేక భవనంలో ఉన్నవారా అనేది ఇంకా తెలియలేదని.. పూర్తి విచారణ తర్వాతే అన్ని విషయాలు వెల్లడిస్తామన్నారు.మరోవైపు ఈ ప్రమాదాన్ని నేరుగా చూసిన వాళ్లు.. విమానంలో కూలిపోవడానికి ముందే అందులోంచి పెద్ద ఎత్తున, పొగలు నిప్పులు వచ్చాయని చెబుతున్నారు. ఫుల్లెర్టన్ లాస్ ఏంజిల్స్‌కు ఆగ్నేయంగా 40 కిలో మీటర్ల దూరంలో మాత్రమే ఉండగా.. లక్షా 40 వేల మంది ఇక్కడ జీవిస్తున్నారు.

# నార్త్ సిటీ మెట్రోపై మరో కీలక నిర్ణయం.. అక్కడ నాగ్‌పూర్ తరహా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లు!

హైదరాబాద్: హైదరాబాద్ నార్త్ సిటీ వాసులు ఎప్పటి నుంచి ఎదురుచూస్తున్న మెట్రో రైలు కలను నెరవేర్చేలా తెలంగాణ ప్రభుత్వం కొత్త ఏడాది రోజున నిర్ణయం తీసుకుంది. నార్త్ సిటీ వైపుగా మెట్రో రైలు పొడిగింపునకు సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలును మేడ్చల్, శామీర్‌పేట్ వరకూ పొడిగించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వరకూ 23 కిలోమీటర్లు, జేబీఎస్ నుంచి శామీర్?పేట్ వరకూ 22 కిలోమీటర్ల మేర మెట్రో కారిడార్ల నిర్మాణానికి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.కొత్త ఏడాది కానుకగా మేడ్చల్, శామీర్‌పేట వరకూ మెట్రోను విస్తరించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసింది. తాజాగా, మెట్రోకు సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది. కంటోన్మెంట్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండటంతో అక్కడ చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్లను డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లుగా మార్పు చేయాలని తాజాగా నిర్ణయించింది. అందుకు అనుగుణంగా హెచ్ఎండీఏ డిజైన్లు రూపొందించింది. ఈ మేరకు శామీర్‌పేట మార్గంలో 12.1 కి.మీ. మేర.. కండ్లకోయ మార్గంలో సుమారు 4 కి.మీ మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లను నిర్మించనున్నారు.ఈ డిజైన ప్రకారం.. కింద రోడ్డు, దానిపై ఫ్లైఓవర్, ఆ పైన మెట్రో నిర్మాణం చేపడతారు. నాగపూర్‌లో మాత్రమే ఈ తరహా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ఉంది. వాస్తవానికి గత ప్రభుత్వ హయాంలోనే డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు వచ్చాయి. కానీ, ఆ మార్గంలో ఉన్న రక్షణ శాఖకు చెందిన 150 ఎకరాలకుపైగా స్థలం అవసరమవుతుందని తేల్చారు. ఆ స్థలాలకు బదులుగా 500 ఎకరాలు ఇస్తామని కేంద్రానికి అప్పటి ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. కానీ, దీనిపై కేంద్రం నుంచి సానుకూలత రాకపోవడంతో ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు. నవంబరు 2023లో ఎన్నికల అనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ మార్గాల్లో రెండు ఎలివేటెడ్ కారిడార్లను నిర్మించాలని గతేడాది నిర్ణయించింది.ఇందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అల్వాల్, కండ్ల కోయ వద్ద శంకుస్థాపన కూడా చేశారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ నుంచి శామీర్‌పేట వరకు వెస్ట్ మారేడుపల్లి, కారా?నా, తిరుమలగిరి, బొల్లారం, అల్వాల్, హకీంపేట, తూంకుంట మీదుగా 18.100 కి.మీ. మేర ఆరు లేన్లుగా ఎలివేటెడ్ కారిడార్‌ను రూ.2232 కోట్లతో చేపట్టడానికి పరిపాలనపరమైన అనుమతులు మంజూరు చేశారు. అలాగే, ఎన్‌హెచ్-44లోని హైదరాబాద్-నాగ్‌పూర్ మార్గంలో ప్యారడైజ్ నుంచి సుచిత్ర సమీపంలోని డైరీ ఫామ్ రోడ్డు వరకు 5.32 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌ను రూ.1,580 కోట్లతో ఆరు లేన్లుగా నిర్మించేందుకు అనుమతులు ఇచ్చారు.ఈ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణశాఖకు సంబంధించిన 169.33 ఎకరాలు భూమి కీలకంగా



మారింది. ఇందులో ఎయిర్‌పోర్టుకు చెందిన 23 ఎకరాలు మినహా దాదాపు 126 ఎకరాల భూసేకరణ పూర్తయ్యింది. త్వరలోనే పనుల ప్రారంభిస్తామని ఇటీవల హెచ్ఎండీఏ అధికారులు వెల్లడించారు. తాజాగా, ఈ మార్గంలో ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వరకు 23 కిలోమీటర్లు, జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు 22 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీంతో ఎలివేటెడ్ కారిడార్ల డిజైన్లను మార్చాలని ప్రభుత్వం సూచించింది.ఈ నేపథ్యంలో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి హెచ్ఎండీఏ అధికారులు డిజైన్లు రూపొందించారు. ప్రతిపాదిత రెండు ఎలివేటెడ్ కారిడార్లలో ఎంత వరకూ ఫ్లైఓవర్ మార్గం వస్తుందనేది అధికారులు డిజైన్లు చేసినట్లు తెలిసింది. రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణ వ్యయం రూ.3812 కోట్లు కాగా... డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌గా మారడంతో వ్యయం మరింత పెరుగనుంది.సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ నుంచి శామీర్‌పేట వరకు 18 కి.మీ. రహదారిని ఆరు వరుసలుగా విస్తరిస్తుండగా.. 12.1 కిలోమీటర్లు మాత్రమే ఎలివేటెడ్ కారిడార్ రానుంది. ఈ 12.1 కి.మీ. మేర డబుల్ డెకర్ ఫ్లైఓవర్ నిర్మాణం చేపడతారు. ఈ మార్గంలోనే హకీంపేట ఎయిర్‌పోర్టు వద్ద 450 మీటర్ల అండర్‌పాస్ రానుంది. ఆ తర్వాత శామీర్‌పేట వరకూ 6 కి.మీ మేర రోడ్డు విస్తరణ చేపడతారు. హకీంపేట ఎయిర్‌పోర్టు వద్ద ఎలివేటెడ్‌లో మెట్రో నిర్మాణానికి అనుమతుల అంశంపై రక్షణ శాఖ అధికారులు నిర్ణయం తీసుకునే అవకాశాం ఉంది.హకీంపేట తర్వాత శామీర్‌పేట వరకూ ఎలివేటెడ్‌లోనే మెట్రో రానుంది. అలాగే, ఎన్‌హెచ్-44లోని హైదరాబాద్-నాగ్‌పూర్ మార్గంలో ప్యారడైజ్ నుంచి సుచిత్ర సమీపంలో ఉన్న డైరీ ఫామ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్‌లో బేగంపేట ఎయిర్‌పోర్టు బాలంరాయ్ వద్దే దాదాపు 600 మీటర్ల మేర అండర్‌పాస్ నిర్మిస్తారు. ప్యారడైజ్ నుంచి ఫ్లైఓవర్ ప్రారంభమై ఎయిర్‌పోర్టు వద్ద అండర్‌పాస్ వరకు వెళ్లి.. ఆ తర్వాత మళ్లీ ఫ్లైఓవర్ ప్రారంభమై డైరీ ఫామ్ రోడ్డు వరకు రానుంది.

## ఏపీ రైతులు ఒక్కొక్కరి అకౌంట్‌లో రూ.20వేలు..
## అన్నదాత సుఖీభవ పథకంపై కీలక ప్రకటన




అమరావతి : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే కేబినెట్ భేటీలో రైతులకు సంబంధించిన పథకం అమలుపై ప్రధానంగా చర్చించారు. ఈ మేరకు అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. పీఎం కిసాన్‌కు కేంద్రం డబ్బులు విడుదల చేసినప్పుడు.. ఇటు రాష్ట్రంలో రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని నిర్ణయించారు. రైతులకు కేంద్రం ఇస్తున్న పీఎం కిసాన్ డబ్బులతో కలిపి రూ.20వేలు ఇవ్వాలని నిర్ణయించారు.ఆంధ్రప్రదేశ్ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.. ప్రధానంగా ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు. ఈ క్రమంలో రైతులకు సంబంధించి అన్నదాత సుఖీభవ పథకంపై మంత్రులు చర్చించారు. కేంద్రం పీఎం కిసాన్ కింద ఇస్తున్న డబ్బుల్ని కలిపి మొత్తం రూ.20వేలు ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయించారు. కేంద్రం పీఎం కిసాన్ నిధుల్ని మూడు విడతలుగా విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు కేంద్రం ఒక్కో విడతలో ఎంత మొత్తం నిధులు విడుదల చేస్తుందో.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అంతే మొత్తాన్ని రైతులకు ఇస్తుంది. త్వరలోనే విధి విధానాలను ఖరారు చేసిన అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.కేబినెట్ భేటీలో ఎన్నికల హామీలపై చర్చించే సమయంలో.. ఏ పథకాన్ని ప్రారంభిస్తే బావుంటుందనే చర్చ జరిగింది. మహిళలకు ఉచిత బస్సు పథకం, మిగతా పథకాలా అనే చర్చ జరగ్గా.. ఎక్కువమంది తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తే బావుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కేబినెట్ భేటీ తర్వాత మంత్రులతో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో ఏకంగా రూ.21వేల కోట్లు ఉద్యోగుల సేవింగ్ నిధులు మళ్లించారని.. ఆ ఉద్యోగులకు ఎలా న్యాయం చేయాలనే అంశంపై ప్రధానంగా చర్చ జరిగింది. గత ప్రభుత్వం ఉద్యోగులకు చేసిన నష్టాన్ని భర్తీ చేసేందుకు ప్రత్యామ్నాయాన్ని ఆలోచించి.. వారికి న్యాయం చేయాలని చంద్రబాబు సూచనలు చేశారు.రాష్ట్రంలో ఆర్థిక వెసులుబాటును చూసుకుని ఒక్కో ఎన్నిక హామీ అమలు చేద్దామన్నారు ముఖ్యమంత్రి. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా రాష్ట్రంలో ఫించన్ పెంపు, అన్న కాంటీన్లు పునరుద్ధరణ, దీపం పథకం అమలు, మెగా డీఎస్సీ ప్రకటన చేశామని గుర్తు చేశారు. కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టామని.. ఆర్థిక వెసులుబాటును బట్టి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి పథకాలు ఒక్కొక్కటీ అమలు చేద్దామని మంత్రులతో చంద్రబాబు అన్నారు.ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాల్సిందే అన్నారు చంద్రబాబు. ముఖ్యమంత్రి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై మంత్రుల అభిప్రాయాలను అడిగి మరీ తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం ముందు ప్రాధాన్యం ఇవ్వాలని..ఈ రెండు పథకాలను అమలు చేయాలని సీఎం చెప్పారు. 'రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు వలన ఎన్ని దరఖాస్తులు వచ్చాయి.. ఎన్ని పరిష్కారం అయ్యాయ ని'ఆరా తీశారు. రెవెన్యూ సదస్సుల్లో 13వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని అధికారులు సీఎంకు వివరిం చగా.. ఈ సమస్యల్ని వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ సమస్యల కోసం అర్జీదారులు పదే, పదే రాకూడదన్నారు.

## అందాల పోటీలకు చిలక ముక్కు కోళ్ళు రెడీ.. ధర తెలిస్తే షాక్ అవ్వాల్సిందే!

అమరావతి : వారెవ్వా ఏమీ నోసు.. అచ్చు హీరోయిన్‌లా ఉంది బాసూ..! అంటూ వాటిని చూసి జనం తెగ సంబరపడిపోతారు. అందాల పోటీలు నిర్వహించి మరీ ఆ సొగసరులకు కానుకలు అందిస్తారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాల్లో వీటికి అందాల పోటీలు నిర్వహిస్తున్నారు. వీటిలో అత్యంత అందంగా, మేలు జాతికి చెందినవైతే ఒక్కొక్కటి రూ. 1.20 లక్షల ధర పలుకుతోందట.. ఇంతకీ మనం ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!మీరు సాధారణంగా ఎన్నో రకాల అందాల పోటీలు చూసే ఉంటారు. కోళ్లకు కూడా అందాల పోటీలు ఉన్నాయన్న సంగతి మీకు తెలుసా..? ఈ అందాల పోటీకి వాటిని సుందరంగా, అందంగా సిద్ధం చేయటం ఎప్పుడైనా చూశారా..? కోడి పందాలు చూసాం.. కానీ ఈ అందాల పోటీలు ఏంటని కన్ఫ్యూజ్ అవుతున్నారా..? అయితే ప్రకాశం జిల్లాలో అందాల పోటీలకు సిద్ధమవుతున్న కోళ్లను చూసేయడమే కాదు.. ఆ కథేంటో, ఆ ముచ్చట ఏంటో..? ఇప్పుడు తెలుసుకుందాం..!ప్రకాశం జిల్లా కొమరోలు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన సయ్యద్ బాషా అందాల పోటీలకు కోళ్లను సిద్ధం చేస్తున్నారు. దాదాపు పాతిక సంవత్సరాల నుంచి చిలక ముక్కు పర్ల కోళ్ల జాతికి చెందిన కోళ్లను పెంచుతూ వాటిని అందాల పోటీలకు తీసుకెళ్తున్నారు. తన తండ్రి వృత్తిని వారసత్వంగా తీసుకున్న సయ్యద్ బాషా కోళ్లపై మక్కువ పెంచుకున్నాడు. రకరకాల జాతులను పెంచుతూ చివరకు చివరికి దేశంలోనే అరుదైన జాతిలో ఒకటైన పర్లా కోళ్ళు అంటే చిలకమ్మ కోళ్లను పెంచుతూ ఈ వృత్తిని ఉపాధిగా మార్చుకున్నట్లు చెబుతున్నారు. ఈ కోడి కి సంబంధించిన గుడ్డు ధరే రూ.1,000 పలుకుతుందంటే మీరే అర్థం చేసుకోవచ్చు ఈ కోడికి ఉన్న డిమాండ్ ఏంటో..! నెమలిని కోడిని క్రాస్ చేయించడం, జన్యు మార్పిడి వల్ల ఈ కోళ్లు పుడతాయని సయ్యద్ బాషా అంటున్నారు.

**నెమలి కోళ్ళే బాడీ బిల్డర్లు..!**

ఈ కోళ్లు అచ్చం నెమలిని పోలిన తోకలను కలిగి ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఒక బాడీ బిల్డర్ ఏ విధంగా తయారవుతాడో, అదే విధంగా పుంజు కోళ్లను అందాల పోటీకి సిద్ధం చేస్తామని చెబుతున్నారు బాషా. వీటికి రాగులు, సజ్జలు, మొక్కజొన్న ఎండు చేపలు ఆహారంగా ఇస్తారు. ఇక అందాల పోటీలకు సిద్ధమయ్యే కోళ్లకు 3 నెలల ముందు నుంచే ఉడకబెట్టిన గుడ్డు, జీడిపప్పు, బాదంపప్పు పెట్టి కోడిని సిద్ధం చేస్తారు. జబ్బుల బారిన పడకుండా కోళ్లకు ముందుగానే మందులు ఇచ్చి కాపాడుకుంటారు. వీటి ముక్కులు ప్రధానం కావడంతో వాటిని జాగ్రత్తగా చూసుకుంటామని అందాల పోటీలలో ఇవే కీలకం అని కోళ్ల సంరక్షకుడు సయ్యద్ భాష చెప్పారు.ఈ పోటీలు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర సరిహద్దు అయిన అనంతపురం జిల్లా, కేరళ ప్రాంతాలలో అత్యధికంగా జరుగుతాయని పోటీలకు వచ్చే కోళ్లు రూ.30 లక్షలు ధర కూడా పలికేవి ఉంటాయని చెప్పారు. పోటీలలో విజయం సాధించే కోళ్ల యజమానులకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టూవీలర్, బంగారం, వెండి వంటి బహుమతులను బహుకరించి పోటీదా రులను ప్రోత్సహిస్తున్నారు. తమ కోళ్లు కూడా గతంలో చాలా బహుమతులు కూడా గెలుచుకున్నట్లు సయ్యద్ బాషా తెలిపారు.

**రూ. 1.20 లక్షలు పలికే కోడి..!**

ప్రస్తుతం తన వద్ద రూ. 1,20,000 విలువచేసే ఒక కోడి పుంజు ఉన్నట్టు తెలిపారు. అలానే అటు ఇటుగా అదే ధరలో ఉన్న మరో రెండు కోడిపుంజులు అందాల పోటీకి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కోడిపెట్ట విలువ 40 నుంచి 60 వేల రూపాయల వరకు ఉంటుందని, నెల వయసు ఉన్న కోడి పిల్ల విలువ 3 నుంచి 5 వేల రూపాయలు వరకు ఉంటుందన్నారు. తన వద్ద



కోళ్ల గుడ్లు కొనుగోలు చేసేందుకు ప్రకాశం జిల్లాతో పాటు, అనంతపురం, కర్నూల్, నంద్యాల, కడప జిల్లాల నుంచి అత్యధికంగా పెంపకం దారులు వచ్చి గుడ్లను, కోళ్లను కొనుగోలు చేస్తారని అన్నారు. అంత మొత్తంలో పెట్టి కొనుగోలు చేయలేం అని భావించే వాళ్లకు ఆసక్తిగా కోళ్లను పెంచుకునే వాళ్లకు మాత్రమే గుడ్లను విక్రయిస్తున్నట్లు బాషా తెలిపారు. సంక్రాంతి సమయంలో ఈ కోళ్లకు మరింత డిమాండ్ ఉంటుందని ఇతర దేశాల నుంచి కూడా మన దేశానికి వచ్చి కోళ్ల ప్రేమికులు ఈ కోళ్ల అందాల పోటీలలో ఉత్సాహంగా పాల్గొంటారని సయ్యద్ బాషా అంటున్నారు.చదివారు కదా అందాల పోటీలకు సిద్ధమయ్యే చిలక ముక్కు కోళ్ళ కథా కమామీషును.. మరి ఇదే అందాల పోటీలకు సిద్ధమవుతున్న కోళ్ల ముచ్చట.. మనుషుల అందాల పోటీల ఏమో కానీ కోళ్ల అందాల పోటీలు మాత్రం యమ ఇంట్రెస్టింగ్ గా ఉంది కదూ..!

## ఆర్టీసీ ప్రయాణీకుల కోసం కీలక నిర్ణయం - ఇక కొత్తగా..!

అమరావతి :ఏపీఎస్‌ఆర్టీసీ లో కీలక నిర్ణయాల అమలుకు రంగం సిద్దమైంది. కూటమి ప్రభుత్వం తమ హామీ అయిన మహిళకు ఉచిత బస్సు ప్రయాణం అమలు పైన కసరత్తు చేస్తోంది. దీనికి ముందే ఆర్టీసీ లో కొత్త బస్సులు.. నియామకాల పైన అధికారులు నివేదిక ఇచ్చారు. అటు మంత్రుల కమిటీ ఇదే అంశం పైన ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తోంది. ఈ సమయంలోనే ఆర్టీసీ వెయ్యికి పైగా ఎలక్ట్రి కల్ బస్సులను ప్రవేశపెట్టేలా రూట్ మ్యాప్ ఖరారు చేసింది. దీంతో, ఛార్జీలు తగ్గే ఛాన్స్ ఉంది.

ఆర్టీసీ తాజా నిర్ణయం : ఏపీఎస్ ఆర్టీసీలో కొత్తగా వెయ్యికి పైగా ఎలక్ట్రికల్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. కేంద్రం తాజాగా ఈ బస్సులకు ప్రోత్సాహం అందిస్తోంది. దీనిని సద్విని యోగం చేసుకొని రాష్ట్రంలో ఈ బస్సుల సంఖ్య పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా 1050 బస్సులు ప్రవేశ పెట్టేందుకు టెండర్లు పిలిచారు. వీటిని త్వరలో ఖరారు చేయనున్నారు. ప్రస్తుతం తిరుపతి లో మాత్రమే విద్యుత్ బస్సులు నిర్వహిస్తున్నారు. అధికారుల తాజా ప్రతిపాదనల మేరకు ఇక నుంచి అమరావతి, విజయవాడ, గుంటూరు సహా పలు ప్రాం తాల్లో అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. ఈ బస్సుల ద్వారా కాలుష్యం తగ్గటంతో పాటుగా ఛార్జీలు తక్కువే.

రాష్ట్ర వ్యాప్తంగా : రానున్న అయిదేళ్ల కాలంలో రాష్ట్రంలోని అన్ని



డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. 'పీఎం ఈ-బస్ సేవ' పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఏపీలో 1050 విద్యుత్ బస్సుల ను కేటాయిస్తోంది. ఇందు కోసం డిసెంబర్ 10 న టెండర్లు పిలవగా పలు సంస్థలు బిడ్లు దాఖలు చేశారు. త్వరలోనే ప్రభుత్వం వీటి పైన నిర్ణయం తీసుకో నుంది. బస్సుల ఎంపికతో పాటుగా ఛార్జీల ఖరారు చేయనున్నారు. కేంద్రం ఒక్కో బస్సుకు రూ 35 లక్షల మేర సబ్సిడీ ఇస్తోంది. దశల వారీగా ఏపీకి ఈ బస్సులు అందనున్నాయి. వీటిని ఆర్టీసీ అద్దె ప్రాతిపదికన నడపనుంది. తొలుత ఏపీలో 11 నగరాలకు 750 విద్యుత్ బస్సులు అద్దె ప్రాతిపదికన మంజూరు అయ్యాయి.

ప్రాధాన్యత క్రమంలో : ప్రస్తుతం తిరుమల - తిరుపతి మధ్య 50 విద్యుత్ బస్సులు తిరుగుతుండగా భక్తులకు మరిన్ని విద్యుత్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. విశాఖపట్నం సిటీ -100, విజయవాడ సిటీ -100 , గుంటూరు సిటీ-100 , నెల్లూరు సిటీకి -100 బస్సులు చొప్పున కేటాయించ నున్నారు. ఆయా నగరాల్లో కాలుష్యం విపరీతంగా పెరుగుతుండటం, బస్సులులేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతోన్న దృష్ట్యా బస్సుల కేటాయింపులో ప్రాధాన్యత ఇచ్చారు. రాజధాని అమరావతికే 50 విద్యుత్ బస్సులు కేటాయించారు. కర్నూలు -50 , కడప -50 , అనంత పురం-50 , కాకినాడ-50 , రాజమహేంద్రవరం- 50 బస్సులు చొప్పున మంజూరు చేశారు. దీంతో, రానున్న రోజుల్లో రాష్ట్రంలో డీజిల్ బస్సుల స్థానంలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులు వినియోగం లోకి తీసుకొచ్చేలా ప్రణాళికలు సిద్దం చేసారు.

# Crowdfunding can transform science research funding

By connecting directly with the public, crowdfunding offers researchers an opportunity to explore bold ideas fueled by passionThe conventional research funding model, which is primarily dependent on government grants and institutional allocations, is currently under increasing scrutiny. Scientists and innovators frequently find themselves facing competition for a diminishing pool of resources as budgets tighten and priorities shift in numerous regions of the globe.A novel paradigm is emerging, one that is influenced by the digital economy: crowdfunding for research. Is it possible that this community-driven, decentralised approach could revolutionise the way we finance science? Government funding has been a cornerstone of scientific research across the globe, particularly in the domain of basic research. This funding plays a vital role in driving innovation, supporting the exploration of fundamental scientific principles, and fostering advancements that often serve as the foundation for applied research and technological development. Despite its critical importance, accessing government research grants presents significant challenges for scientists and institutions, making it a complex and often time-consuming endeavour.The exhaustive application process is one of the foremost difficulties in securing government funding. Researchers must navigate hectic administrative paperwork, including filling out detailed forms, providing extensive documentation, and adhering to strict procedural guidelines. This bureaucratic overhead often becomes a distraction, diverting researchers' time and energy away from their primary focus—scientific discovery.Writing and refining grant proposals, ensuring compliance with submission requirements, and coordinating with institutional administrators consume weeks or even months. This process can be overwhelming for many scientists, particularly those involved with teaching responsibilities or other professional commitments.Another challenge is the influence of governmental policy on funding priorities. The allocation of research funds is often tied to the strategic objectives of the ruling government. This means that researchers must tailor their proposals to align with themes or areas of focus

# From vision to reality: How good governance is transforming education in India


Vajpayee's vision of a 'New India,' anchored in democratic principles and citizen-centric governance is giving a new look to the educationTen years ago, Prime Minister Narendra Modi set forth his vision of sushasan (good governance), calling it "the key to a nation's progress." He declared December 25, former PM Atal Bihari Vajpayee's birth anniversary, as Good Governance Day. Vajpayee had envisioned a "New India" where the government would embody the principles of democracy and development, emphasising citizen-centric decision-making, transparency, and public participation.Put simply, good governance means that the day-to-day functioning of the government is effective, transparent, and accountable, which, in the modern age naturally includes e-governance and digital empowerment. In fact, in the context of a welfare government functioning in a vastly unequal society, good governance is fundamental for ensuring sustainable development, social justice, and the protection of human rights.In 2019, India also adopted a metric called the Good Governance Index (GGI) to track and compare governance among the states and union territories across ten key sectors. The 11th Good Governance Day presents an apt moment to pause and reflect on the state of governance in one of the most critical sectors—



education. Even though Human Resource Development, composed of indicators like "quality of education" and "elementary school retention rate," is one of the ten key sectors covered by the GGI, a close look at India's education governance reveals substantial room for improvement, particularly at the school level.Vajpayee's commitment to education was evident during his tenure as Prime Minister—he pioneered the landmark Sarva Shiksha Abhiyan (SSA) in 2002, which emphasised universal school enrollment and went on to form the cornerstone of the Right to Education (RTE) Act, 2009. Building decisively on this foundation, Prime Minister Modi's leadership has elevated education to new heights through bold reforms.The introduction of the National Education Policy (NEP) 2020, along with the NIPUN Bharat Mission, has revolutionised the approach to foundational learning. This shift is being carefully monitored through multiple assessment initiatives - states have implemented third-party evaluations, while programs like CBSE's SAFAL, the National Achievement Survey, and Gujarat's groundbreaking Vidya Samiksha Kendra (VSK) use cutting-edge technology to track progress systematically. These assessment systems have revealed both progress and persistent challenges in our education system.The data highlights critical areas that need attention, particularly in learning outcomes. Various learning surveys show that over 5 crore elementary-grade students lack foundational literacy and numeracy skills. Learning gaps for these children only keep widening as they progress through grades with a weak foundation. It is then unsurprising that almost 33 per cent of Grade VIII students are unable to read simple sentences or do basic arithmetic.Recognising these challenges, PM Modi's administration has taken a step through the State School Standards Authority (SSSA), recommended in the NEP 2020, which emerges as a pivotal reform to enhance India's school governance standards. The proposed SSSA would be an independent quality regulator for all schools, both public and private. One of the key functions of the SA is to ensure public disclosure of school performance data for all schools through a digital portal.With all schools being held to clear and uniform quality standards and policymakers being informed by data-driven insights, educational resources will be used more efficiently. The SA can create a culture of transparency where parents are active participants in their children's education.With its emphasis on streamlining bureaucracy, focusing on outcomes rather than inputs, and integrating technology to reduce administrative burdens, not only does it embody Prime Minister Modi's ideal of "minimum government, maximum governance". A pertinent example is the set of eight principles of good governance recommended by the United Nations Economic and Social Commission for Asia and the Pacific (UNESCAP)—participation, rule of law, transparency, accountability, equity, effectiveness, consensus, and responsiveness.As the nation observes Good Governance Day, the call to action is clear: states must embrace the SA to realise the shared vision of a "New India," where quality education is a right, not a privilege.

# India's New Trade paradigm with the us

India faces new challenges from the Trump's tough stance, spurring urgent talks on tariffs and trade The year gone by saw some crucial path-altering elections in nearly 70 of the most powerful democracies in the world. Some of the most populous countries led by India and including the US, Bangladesh, Indonesia etc. voted for a leadership of their choice in 2024. While the Indian electorate chose to renew another 5-year term for Prime Minister Modi (albeit with a less-than-expected mandate), Bangladesh too renewed its faith in Sheikh Hasina ( who was accused of rigging the electoral process to retain power), which ultimately led to her been thrown out in a coup. In a highly polarised election ground, in the US, the incumbent President a front runner for the top job at the white house, pulled out near the finish line, leaving his second in command the Vice President to throw her hat in the ring against a mighty opponent Donald Trump. The US electorate gave a clear mandate for Donald Trump to lead the new global order for the US. Donald Trump's clear victory in the US elections, now potentially could lead to several multilateral, bilateral rejigs, around the globe. President-elect has already nominated several friends and allies from the past, in some of the top jobs.He has threatened high tariffs for Canada and Mexico while joking that the former is another state of the US. He has strong views on India's trade surplus with the US which is already an issue of concern for Indian officials. Several Indian ministries were in a huddle in the last week of the year 2024, trying to assess the amount of exports from their respective sectors, while looking at the tariffs imposed on US imports. New Delhi-based policy research institute Research and Information System for Developing Countries (RIS) spent the last day of the year discussing 'Trade Tariff and Trump'. Several recommendations were made by the panel of experts regarding the future of India-US bilateral trade relations. A press release from the event highlighted in the first paragraph that "India should have comprehensive engagement with the US, as new administration led by President-elect Trump takes over. India should explore a comprehensive new institutional framework to address the multiple issues that arise from trade, investment, technology and finance linkages. India should urgently consider appointing a Task Force or create other institutional mechanisms



that bring in domestic policy coherence on these lines." In an unrelated development, India's External Affairs Minister Jaishankar spent the last week of the year in the US, meeting key presidential nominees for the incoming Trump administration and also attending the last foreign affairs ministers meeting under President Biden, even though QUAD as the framework was empowered by Trump Presidency 1.0.The policy research institute RIS has cautioned to not respond with any knee-jerk reactions, to possible volatile statements emerging from Washington, immediately after President Trump's swearing-in, instead, it suggests "India may need to plan first, plan hard, and yet plan fast." An agile, business approach may be the best way forward to dealing with the incoming administr ation.It may also be worthwhile to note that the Indian government should reconsider some of the non-tariff barriers it imposes on imports in the form of regulatory compliances and compulsory testing etc. To avert losses, tie up with our US importers need to be strengthened so that they lobby for their own needs. However, low technology products have high US tariffs. We may be left with an avenue there to improve our participation in the value chains being built up in the US manufacturing sector. "A diversification of markets for Indian products may be needed, which could also have a sectoral focus. India can focus on exporting a certain bunch of products to say the Gulf Nations or the ASEAN group of countries depending on the price advantage. Some hedges need to be built to prevent any major hit of Trump tariffs.

# AI: Revolutionising Punjab's governance

Punjab has the potential to harness artificial intelligence as a cornerstone for global competitiveness and unprecedented growth and bring about substantial gains Artificial Intelligence (AI) is no longer a futuristic concept confined to science fiction; it is a transformative force redefining governance globally. For a state like Punjab, rich in culture and potential but grappling with multifaceted challenges, embracing AI could be a game-changer. With a technocrat policymaker like Arvind Kejriwal, Punjab is uniquely positioned to leapfrog other states by recognising AI as a critical element for global competitiveness to unlock unprecedented growth.One of the first steps toward AI-driven transformation is the creation of a dedicated Ministry of Artificial Intelligence (MAI). Such a ministry, backed with an Artificial Intelligence policy equipped with adequate budget provisions, could centralise its AI initiatives, ensuring that day-to-day work across multiple departments is well-coordinated and strategically aligned.The ministry could also promote AI literacy among citizens, emphasising the benefits of AI and addressing any potential concerns or ethical challenges. A robust policy framework led by MAI could position Punjab among innovative states. States like Telangana have already set an example by launching an AI mission to drive AI adoption across governance, healthcare, and agriculture. Punjab can adapt these learnings to build a robust AI ecosystem that attracts accountability and efficiency. Fostering Accountability and EfficiencyAI is not a replacement for human effort but a tool to support it. AI can free up human resources for more strategic work by automating routine tasks and providing real-time insights. For example, Finland has successfully used AI to improve public



services, ensuring accountability and efficiency in governance without overburdening employees.Punjab's administration can similarly use AI to track project progress, measure outcomes, and enhance transparency. AI can also play a vital role in curbing corruption, a long-standing issue in governance. By using AI algorithms to analyse patterns in financial transactions and detect anomalies, the government can identify and address instances of mismanagement or fraud. Such measures save resources and build public trust in the governance. Empowering Citizens Through AI Successful implementation of AI empowers citizens. AI-driven e-governance platforms can simplify administrative processes, making it easier for people to access government services. For example, AI chatbots can assist citizens in filing complaints, applying for permits, or seeking information, significantly reducing bureaucratic delays.AI can enhance public safety by enabling predictive policing and improving disaster management systems. By analysing data on crime patterns and natural disasters, AI can help authorities take preventive measures, ensuring the safety and wellbeing of Punjab's residents. Revolutionising Key Sectors -AI can be the cornerstone for transformation in Punjab's key sectors:1. Health: AI-powered diagnostic tools can revolutionise healthcare delivery in Punjab, especially in rural areas with limited access to quality healthcare. Tamil Nadu's use of AI to predict disease outbreaks and improve maternal healthcare outcomes offers a model worth emulating. Punjab's healthcare system could leverage AI for telemedicine, enabling remote consultations and reducing the burden on overworked medical professionals. Moreover, AI can assist in making cutting-edge treatments more accessible to patients.2. Education: AI-driven platforms can personalise student learning experiences, addressing individual strengths and weaknesses. For instance, a country like Estonia has integrated AI into its education system to offer tailored teaching, ensuring no student is left behind. Punjab can adopt similar systems to improve education levels and employable skill development. AI can also predict dropout rates and identify at-risk students, enabling timely interventions to keep them in education. Additionally, AI tools can train teachers, equipping them with modern methodologies to enhance classroom engagement.3. Agriculture: Agriculture is Punjab's backbone, but the sector faces multifaceted challenges. AI can optimise irrigation, predict weather patterns, and offer crop-specific advice to farmers. Karnataka's use of AI to predict crop yields and help farmers secure better prices exemplifies how technology can empower agricultural communities. Punjab could take this further by implementing AI-powered precision farming techniques, which use data from drones and sensors to monitor soil health and pest activity, ensuring higher productivity with lower resource consumption.4. Industry and Infrastructure: For enterprises, AI could bring regulatory clarity or, conversely, added scrutiny in areas such as data sharing, intellectual property and the ethical use of AI.It can streamline manufacturing processes, enhance supply chain efficiency, and improve project monitoring in infrastructure development. Gujarat's use of AI to attract investments and facilitate industrial growth shows how a state can harness technology to boost its economy. Punjab's industrial sector could use AI to identify global market trends and adapt its manufacturing capabilities accordingly. In infrastructure, AI can ensure better planning and execution of projects, reducing delays and cost overruns.5. Resource Mobilisation: AI tools can help Punjab's government enhance efficiency in tax collection, reduce revenue leakages, and improve financial planning. Andhra Pradesh's Real-Time Governance Society (RTGS) uses AI to monitor and optimise resource allocation, providing a blueprint for Punjab to follow. AI can also assist in identifying untapped revenue streams, enabling the government to fund developmental projects without increasing the financial burden on its citizens.The Way Forward By embracing AI with a comprehensive and forward-thinking approach, Punjab can address its existing challenges and set itself on a path toward sustainable and inclusive growth. The magic of AI lies in its ability to amplify human potential and solve complex problems. Under the visionary leadership of Bhagwant Mann and with the proper policy framework, Punjab can harness this magic to transform its socio-economic landscape. Establishing a dedicated AI ministry, investing in infrastructure, and adopting AI across key sectors will make Punjab a leader in good governance and improve its people's quality of life. The time to act is now, and Punjab must rise to the challenge

# Winter session stalemate: Urgent need for reform


There is a pressing need for parliamentary reforms to ensure discipline, decorum and efficiency as a lot of parliamentary time is simply wasted The Parliament's productivity in the recent Winter Session was a record low, with only 52 per cent of scheduled work completed. Various factors, including disruptions and lack of quorum, contributed to the reduced output. The confrontation between the treasury benches and a belligerent Opposition continued throughout. The current performance highlights the challenges in maintaining productivity. The Opposition, in particular, wanted to discuss the Adani issue. Leader of Opposition Rahul Gandhi has been raising the issue in public. It is a matter of significant public interest due to its implications. Also, the Opposition asked Union Home Minister Amit Shah to apologize for his comments about Dr BR Ambedkar, a highly respected figure in Indian history. The government was not willing to be flexible. With a productivity of merely 40.03 per cent during the Winter session.Lok Sabha passed four of the five bills it received. Rajya Sabha approved 3 bills. During this session, the Lok Sabha lost 65 hours and 15 minutes, the highest in 2024. Many requests for adjournment motions made in Lok Sabha and Rajya Sabha were not accepted. The 18th Lok Sabha is different in many respects. For the first time in a decade, we have a strong opposition with an official leader of Opposition (LOP). The bitterness between parties within and outside Parliament is increasing. Neither side is willing to accommodate. Discipline, decorum and dignity of Parliament are of paramount importance. The pressing need for parliamentary reforms is more evident than ever, and action is needed now.Over Rs 97,87,50,000 of taxpayers' money was spent during the Winter Session. The cost of running a Parliament session is over Rs 2.5 lakh per minute, a considerable burden on the exchequer, which should prompt reevaluating our parliamentary practices. The Parliament's high cost and low productivity must be addressed sooner or later. House is often adjourned many times a day. In the last five decades, it has increased by over 100 times. This underlines the need to address the issue. For instance, Parliament saw protests from the ruling BJP-led NDA and the aggressive Opposition INDIA Bloc. BJP MPs accused the Congress party of "insulting" Dr Babasaheb Ambedkar. Leader of Opp osition Rahul Gandhi and INDIA Bloc MPs demanded the resignation of Union Home Minister Amit Shah over his comments about Ambedkar.The escalating conflict over this issue resulted in two injuries and police involvement. Political parties should focus on honouring Ambedkar's legacy instead of blaming each other.Other bills include the Mussalman Wakf (Repeal) Bill, the Bharatiya Vayuyan Vidheyak, the Disaster Management



(Amendment) Bill, the Bills of Lading Bill, the Carriage of Goods by Sea Bill, the Railways (Amendment) Bill, the Banking Laws (Amendment) Bill, and the Oilfields (Regulation and Development) Amendment Bill.The government also introduced a controversial bill, 'One Nation, One Poll'. While the MPs are called lawmakers, Bills have been passed amidst the din and noise without proper discussion. The decreasing time available for parliamentary debates is detrimental to democracy. Protests, adjournments, and shortened sessions have lost nearly half of the sessions. Parliamentarians question the government, elicit information, and check it mainly through the Question House.Short Notice questions, calling attention, and adjournment motions all check the executive. But all these are relevant only when the House runs. More efforts need to be made to establish the success of a parliamentary system: Discipline, character, and a strong sense of public morality. The need for comprehensive and immediate parliamentary reforms is more evident than ever, and the time for action is now. All stakeholders, including political analysts and citizens, must understand the urgency of the system.All stakeholders, from political parties to citizens interested in governance and parliamentary affairs, should feel this urgency. Economic reforms are imperative to ensure sustainable economic growth. The role of Parliament is linked with the new economic policy, which should lead to a drastic reduction in the role of the State.Professionalising floor management techniques is crucial to ensuring Parliament's efficient functioning. While we can legitimately be proud of the reasonably successful work of Parliament during the last five decades, Parliament must function in step with the needs of the changing times. We must proceed carefully and cautiously and evolve a national consensus on desirable changes. After all, Parliament is the communication link between the people and the government. The solution lies in adopting healthy parliamentary practices and maintaining decorum and discipline, which are crucial for dignified conduct in the Parliament. For this, both the government and the Opposition must cooperate.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM







# రోహిత్ డ్రాప్ - బూమ్రాకు 'టెస్ట్' టైం, తడబాటు..



బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ డిసైడర్ మ్యాచ్ లో ఊహించిందే జరిగింది. రోహిత్ శర్మ తుది టీంలో లేరు. బెంచ్‌కే పరిమితమయ్యారు. ఈ మ్యాచ్‌లో స్వచ్ఛందంగా తప్పుకున్నాడు. రోహిత్ స్థానంలో గిల్ రీ ఎంట్రీ ఇచ్చాడు. టాస్ గెలిచిన బూమ్రా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. టీంలో రెండు మార్పులతో టీమిండియా బరిలోకి దిగింది. ఆట ప్రారంభమైన కొద్ది సేపటికే ఇద్దరు ఓపెనర్లు పెవిలియన్ బాట పట్టారు. లంచ్ సమయానికి టీమిండియా 57/3 తో కొనసాగుతోంది.

**టాస్ గెలిచి.. బ్యాటర్ల తడబాటు**

సిరీస్ ను డిసైడ్ చేసే సిడ్నీ టెస్టులో టీమిండియా కూర్పు నుంచి ఆట వరకు అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ మ్యాచ్ నుంచి రోహిత్ తప్పుకున్నారు. ప్రస్తుతం ఫామ్‌లేక తంటాలు పడుతున్న రోహత్ ఈ మ్యాచ్ కు దూరంగా ఉండాలని నిర్ణయించారు. రోహిత్ స్వయంగా తప్పుకు న్నట్లు కెప్టెన్ బూమ్రా వెల్లడించాడు. అదే విధంగా గాయం కారణంగా తప్పుకున్న పేసర్ ఆకాశ్ దీప్ స్థానంలో మరో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ తుది జట్టులో చేరాడు. అటు ఆస్ట్రేలియా మిచెల్ మార్ష్ స్థానంలో కొత్త ప్లేయర్ వెబ్‌స్టెర్‌ను తీసుకుంది. ఈ మ్యాచ్ తోరా వెబ్‌స్టెర్ టెస్టుల్లో అరంగేట్రం చేశాడు.

**టీమిండియా 57/3**

కెప్టెన్ బూమ్రా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఆట మొదలైన కొద్ది సేపటికే టీమిండియా ఇద్దరు ఓపెనర్లను కోల్పోయింది. 17 పరుగులకే ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్ చేరారు. మొదట కేఎల్ రాహుల్ (04), ఆ తర్వాత యశస్వి జైస్వాల్ (10) స్వల్ప వ్యవధిలోనే ఔట్ అయ్యారు. 20 పరుగులు చేసిన గిల్ స్లిప్ లో క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. లంచ్ సమయానికి టీమిండియా 57పరుగులకు మూడు వికెట్లు నష్టపోయింది. ప్రస్తుతం క్రీజులో విరాట్ కోహ్లీ 12 పరుగులతో కొనసాగుతున్నారు. ఈ మ్యాచ్ కు ముందు జరిగిన ప్రచారంతో రోహిత్ దూరం కాగా.. కోహ్లీ పైన ఒత్తిడి ఉంది.

**సిరీస్ సమం చేయాలంటే**

ఈ టెస్టులో టీమిండియా గెలిస్తేనే సిరీస్ సమం చేసే అవకాశం ఉంటుంది. ఈ మ్యాచ్ బూమ్రా సమర్ధతకు పరీక్షగా మారుతోంది. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో బూమ్రా కెప్టెన్సీ లోనే భారత్ విజయం సాధించింది. ఆ తర్వాత, తదుపరి మూడు టెస్టులకు రోహిత్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ మూడు మ్యాచ్ ల్లో టీమిండియా 2 టెస్టుల్లో ఓడిపోగా, ఒక మ్యాచ్ డ్రా అయింది. భారత క్రికెట్‌లో యాభై ఏళ్ల తర్వాత ప్లేయింగ్ ఎలెవన్ నుంచి కెప్టెన్‌ను తొలగించడం దాదాపు ఇదే తొలిసారి. రోహిత్ శర్మ ఈ మ్యాచ్ నుంచి తప్పుకోవటం మంచి నిర్ణయంగా వ్యాఖ్యాత రవి శాస్త్రి పేర్కొన్నారు. కాగా, కోహ్లీ ఈ మ్యాచ్ లో ఎలా రాణిస్తారనేది కీలకంగా మారుతోంది. కేఎల్ రాహుల్ మరోసారి విఫలమయ్యారు.

# క్రికెట్ చరిత్రలో ఒకే ఓవర్‌లో అత్యధిక బాల్స్ వేసిన బౌలర్ ఎవరో తెలుసా..?




క్రికెట్ అంటే కేవలం ఒక ఆట మాత్రమే కాదు, అది ఒక మతం, ఒక జీవన విధానం. బ్యాట్, బాల్, స్టంప్స్ అనే మూడు అంశాలతో ఆడే ఈ ఆట ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల కొద్దీ మంది ప్రజలను కట్టిపడేస్తుంది. క్రికెట్‌లో అనేక రికార్డులు ఉన్నాయి. కొన్ని సాధించాలని ప్రతి క్రికెటర్ కలలు కంటారు. అయితే కొన్ని రికార్డులు మాత్రం సాధించాలని ఎవరూ కోరుకోరు. అలాంటి రికార్డులలో ఒకటి ఒకే ఓవర్‌లో అత్యధిక బాల్స్ వేయడం.

**సాధారణంగా ఒక ఓవర్‌లో ఆరు బాల్స్ వేయాలి.**

అయితే, నో–బాల్స్, వైడ్ బాల్స్ వంటి అనవసరమైన బాల్స్ వల్ల ఈ సంఖ్య పెరుగుతుంది. ఈ రికార్డును సాధించిన బౌలర్లు తమ బౌలింగ్‌లో ఏదో తేడా ఉందని తెలియజేస్తుంది. ఈ రికార్డును సాధించిన బౌలర్లను ఓసారి పరిశీలిద్దాం. బెర్ట్ వాన్స్ (న్యూజిలాండ్): ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నది న్యూజిలాండ్ స్పిన్నర్ బెర్ట్ వాన్స్. 1990లో ఒక ఫస్ట్–క్లాస్ మ్యాచ్‌లో అతను ఒకే ఓవర్‌లో 22 బాల్స్ వేశాడు. ఆ ఓవర్‌లో 77 పరుగులు ఇచ్చాడు. పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సమీ ఒకే ఓవర్‌లో 17 బాల్స్ వేశాడు. వెస్టిండీస్ దిగ్గజ ఫాస్ట్ బౌలర్ కర్టీ ఆంబ్రోస్ ఒకే ఓవర్‌లో 15 బాల్స్ వేశాడు. న్యూజిలాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ డారెల్ టఫీ ఒకే ఓవర్‌లో 14 బాల్స్ సంధించాడు. ఇంగ్లండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోస్వెల్ కూడా ఒకే ఓవర్‌లో 14 బాల్స్ వేశాడు. ఒకే ఓవర్‌లో అత్యధిక బాల్స్ వేయడం అనేది క్రికెట్‌లో ఒక విచిత్రమైన రికార్డు. ఇది బౌలర్‌కు మంచి సంకేతం కాకపోయినా, క్రికెట్ చరిత్రలో ఒక ఆసక్తికరమైన అంశంగా నిలిచింది.

# డాకు మహారాజ్.. ఊచకోత గట్టిగానే..




నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో తెరకెక్కిన 'డాకు మహారాజ్' సినిమా సంక్రాంతి రేసులో జనవరి 12న ప్రేక్షకుల ముందుకి రాబోతున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో తెరకెరెక్కిన ఈ సినిమా ప్రమోషన్స్ ని మేకర్స్ యాక్టివ్ గా చేస్తున్నారు. జనవరి 4న ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ కాబోతోంది. ప్రీ రిలీజ్ ఈవెంట్ ని ఏపీలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజగా ఈ సినిమా నుంచి బాలయ్య, ఊర్వశీ రౌతేలా మీద చిత్రీకరించిన పాటని ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. ఈ సాంగ్ కి సోషల్ మీడియాలో సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ప్రస్తుతం సాంగ్ ట్రెండింగ్ కొనసాగుతోంది. బాలయ్య ఈ వయస్సులో కూడా చాలా జోష్ తో డాన్స్ స్టెప్పులు వేసాడు. ఇదిలా ఉంటే ఈ మూవీ రిలీజ్ టైం దగ్గర పడుతూ ఉండటంతో ఫ్యాన్స్ కూడా చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. థియేటర్స్ ని తగలెట్టేసే స్థాయి భారీ విధ్వంసానికి ఇంకా 9 రోజులు మాత్రమే ఉందని మేకర్స్ 'డాకు మహారాజ్' పోస్టర్ ని షేర్ చేశారు. ఈ పోస్టర్ లో బాలయ్య 'డాకు మహారాజ్' గెటప్ లో చేతితో కత్తి పట్టుకొని ఊచకోత కోసే వీరుడిగా కనిపిస్తున్నాడు. వరుస హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్న బాలయ్య ఈ మూవీతో కూడా బ్లాక్ బస్టర్ అందుకుంటాడని అభిమానులు అనుకుంటున్నారు. నిర్మాత నాగవంశీ కూడా ఈ చిత్రంపై చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. కచ్చితంగా ఈ చిత్రం సంక్రాంతి బ్లాక్ బస్టర్ గా నిలుస్తుందని అన్నారు. ఈ మధ్యకాలంలో సితార నుంచి వచ్చిన సినిమాలలో చాలా వరకు సక్సెస్ అయ్యాయి. చివరిగా 'లక్కీ భాస్కర్' మూవీ బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకొని 100 కోట్లకి పైగా కలెక్షన్స్ అందుకుంది. ఆ సినిమా విషయంలో నాగవంశీ చాలా కాన్ఫిడెంట్ గా కనిపించారు. 'డాకు మహారాజ్' అవుట్ ఫుట్ విషయంలో కూడా నిర్మాత అంతే నమ్మకంగా ఉన్నాడు. 'డాకు మహారాజ్' ఎర బిగిన్స్ అంటూ మేకర్స్ షేర్ చేసిన పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ సంక్రాంతి రేసులో రిలీజ్ అవుతోన్న మూడు సినిమాలలో ఒక్కొక్కటి ఒక్కో జోనర్ లో ఉండబోతోంది. మరి ఆడియన్స్ ఏ సినిమాపై ఆసక్తి చూపిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ మూవీ సూపర్ హిట్ అయితే బాలయ్య మార్కెట్ వేల్యూ అమాంతం పెరిగిపోవడం ఖాయం అనే మాట వినిపిస్తోంది. నెక్స్ట్ బాలయ్య నుంచి 'అఖండ 2' మూవీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా రాబోతోంది. ఈ సినిమాపై అంచనాలు మరింత పెరగడం గ్యారెంటీ అనుకుంటున్నారు.



# రాజా సాబ్.. ఎంత వరకు వచ్చింది?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ది రాజా సాబ్ ప్రాజెక్ట్ ను ఆయన కంప్లీట్ చేస్తున్నారు. హారర్, రొమాంటిక్ కామెడీ నేపథ్యంతో డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తున్న ఆ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా యాక్ట్ చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఆ సినిమాలో ప్రభాస్ ఇప్పటి వరకు కూడా పోషించని రెండు భిన్న కోణాలు ఉన్న పాత్రలో సందడి చేయనున్నారు. ఇప్పటికే మేకర్స్ ఇచ్చిన అప్డేట్స్ తో ఆ విషయంలో ఆడియన్స్ అండ్ అభిమానులకు ఫుల్ క్లారిటీ వచ్చేసింది. అయితే సినిమాను 2025 ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని మేకర్స్ కొద్ది రోజుల క్రితం అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. కానీ ఆ తర్వాత స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో వస్తున్న జాక్ ను కూడా అదే తేదీన రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేశారు. దీంతో రాజా సాబ్ విడుదల వాయిదా పడుతుందని జోరుగా ప్రచారం సాగింది. దీంతో వాయిదాపై నేరుగా స్పందించని మేకర్స్ ఇన్ డైరెక్ట్ గా ఓ పోస్ట్ పెట్టారు. రాజా సాబ్ షూటింగ్ పగలు, రాత్రి తేడా లేకుండా శరవేగంగా జరుగుతోందని, దాదాపు 80 శాతం పూర్తయిందని తెలిపారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు అంతే వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. సమయం వచ్చినప్పుడు అప్డేట్స్ ను తాము అధికారికంగా ప్రకటిస్తామని అన్నారు. అయితే ఇప్పుడు రాజా సాబ్ టాకీ పార్ట్ కంప్లీట్ అయినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. కేవలం నాలుగు సాంగ్స్ మాత్రమే పెండింగ్ ఉన్నాయని సమాచారం. అవి కూడా త్వరలో పూర్తయిపోతాయట. ఇప్పుడు ఈ విషయం నెట్టింట వైరల్ గా మారడంతో.. సినిమా అనుకున్న తేదీకి వస్తుందని ఫ్యాన్స్ చెబుతున్నారు. వాయిదా పడే అవకాశం ఉందని మరికొందరు అంటున్నారు. ఇక ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్.. హారర్ కామెడీ జోనర్ లో మూవీ చేస్తుండడంతో అంతా వెయిట్ చేస్తున్నారు. సినిమాలో సీజీ వర్క్ అదిరిపోనుందని ఎప్పటి నుంచో టాక్ వస్తోంది. ఆ మధ్య నిర్మాత భూషణ్ కుమార్ ఓ ఇంటర్వ్యూలో ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. రాజా సాబ్ లోని కొన్ని సీన్స్.. హాలీవుడ్ మూవీ హ్యారీ పోటర్ ను తలపించాయని అన్నారు. మరి చూడాలి మూవీ ఎలాంటి హిట్ అవుతుందో..

# 'తండేల్' నమో నమః శివాయ ఎప్పుడంటే..!



అక్కినేని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'తండేల్' సినిమా వచ్చే నెల ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఫిబ్రవరి 7వ తారీకు విడుదల కాబోతున్న తండేల్ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన పాట ప్రేక్షకులను అలరిస్తుంది. ఆ పాటకు మంచి స్పందన రావడంతో రెండో పాటను వెంటనే విడుదల చేయాలని భావించినా కొన్ని కారణాల వల్ల ఆలస్యం అయ్యింది. ఎట్టకేలకు తండేల్ నుంచి రెండో పాటకు ముహూర్తం ఖరారు అయ్యింది. జనవరి 4వ తారీఖు సాయంత్రం 5 గంటల 4 నిమిషాలకు నమో నమః శివా అంటూ సాగే పాట రాబోతుంది. పాట ప్రోమోను విడుదల చేసి అంచనాలు భారీగా పెంచారు. నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న తండేల్ సినిమాకు చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. బన్నీ వాసు ఈ సినిమాను అల్లు అరవింద్ సమర్పణలో నిర్మిస్తున్నారు. సంక్రాంతికి ఈ సినిమాను విడుదల చేయాలని దర్శకుడు చందు మొండేటి తీవ్రంగా ప్రయత్నించినా సాధ్యం కాలేదు. అల్లు అరవింద్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. సినిమా విడుదలకు ఇంకా నెల రోజుల సమయం మాత్రమే ఉండటంతో మెల్ల మెల్లగా ప్రమోషన్ కార్యక్రమాలు షురూ చేస్తున్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన మొదటి పాట బుజ్జి తల్లికి మంచి రెస్పాన్స్ రావడంతో సినిమాకు పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. పైగా సాయి పల్లవి గతంలో నాగ చైతన్యతో కలిసి నటించిన లవ్ స్టోరీ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమా తర్వాత మళ్లీ వీరి కాంబోలో రాబోతున్న సినిమా ఇదే కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న తండేల్ సినిమా నుంచి రెండో పాట రాబోతుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. రేపు విడుదల కాబోతున్న పాట ప్రోమోలో సాయి పల్లవి డాన్స్ అదిరి పోయింది. ఆమె లుక్ మాత్రమే కాకుండా పాట మేకింగ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సాయి పల్లవి ఇటీవల అమరన్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. కనుక మంచి జోరు మీద ఉన్న సాయి పల్లవి నటించిన సినిమా కావడంతో తండేల్‌పై అంచనాలు భారీగా ఉన్నాయి. తండేల్ సినిమాను తెలుగులో భారీ ఎత్తున ఫిబ్రవరి 7న విడుదల చేయబోతున్నారు. తెలుగులో మంచి విజయాన్ని సొంతం చేసుకుంటే ఇతర భాషల్లోనూ సినిమాను విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారని సమాచారం అందుతోంది. బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా ఈ సినిమా నిలుస్తుందని, నాగ చైతన్యకి ఈ సినిమా హిట్‌ను కట్టబెడుతుంది అంటూ అంతా నమ్మకంగా ఉన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM